టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరము గ్యారంటీ * ఫోన్: 23547 గ్రామ్స్: TEXMOTOR
నకిలీలనుమాని మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ (ఎం) కోయంబత్తూరు. బ్రాంచ్ రోడ్డు, విజయవాడ-1.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచి 41

విజయవాడ, శనివారం 11—5—1968 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 12 పైసలు

యూనీకెమ్
మందులలో నమ్మదగిన పేరు
యూనీకెమ్

పంజాబ్ కొత్త బడ్జెట్, గవర్నరు ఆర్డినెన్సు చెల్లవని హైకోర్టు తీర్పు

శాసన సభను సమావేశపరచిన పద్ధతి రాజ్యాంగ విరుద్ధమని ప్రకటన

అప్రోప్రియేషన్ బిల్లులను సర్టిఫై చేసే అధికారం సభాపతికే కలదని వివరణ

పంజాబ్ మంత్రివర్గం

బర్తరఫ్‌కు పార మెంటులో అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 10 : పంజాబ్‌లో గిల్ మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేసి, రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు వాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీ రాజనారాయణ (ఎస్. ఎస్. పి) కోరారు.

పంజాబ్ అప్రోప్రియేషన్‌బిల్లు (బడ్జెట్), శాసనసభ నిర్వహించవలసిన అర్డినెన్సు వ్యవహారాలను క్రమబద్ధంచేస్తూ గవర్నర్ జారీచేసిన అర్డినెన్సు రాజ్యాంగవిరుద్ధమని ప్రకటిస్తూ, పంజాబ్ హైకోర్టు తీర్పుకిచ్చిన కొన్ని నిముషాల లోపే, ప్రతిపక్ష సభ్యులు ఈ సూచన చేశారు.

లోక్‌సభలో శ్రీ నాథ్‌పాయ్ ఈ సమస్యను ప్రస్తావించారు. నేటిమధ్యాహ్నం ఈ విషయమై ఒక ప్రకటన చేయవలసిందని సభాపతి శ్రీ సంజీవరెడ్డి, దేశీయాంగమంత్రితో సూచించారు.

లోక్‌సభ వాయిదా

న్యూఢిల్లీ, మే 10 : లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదాపడింది.

తీర్పు అమలు నిలుపుదలకు నిరాకరణ : సుప్రీంకోర్టుకు అపీలుకు అనుమతి

చండీగఢ్, మే 10:

పంజాబ్ అప్రోప్రియేషన్ చట్టాలు (బడ్జెట్) రాజ్యాంగ విరుద్ధమనీ, అందువల్ల అవి చెల్లనేరవనీ పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రత్యేక బెంచి నేడు తీర్పు ఇచ్చింది.

శాసనసభ ఆర్థిక కార్యకలాపాలను సరిమితం చేస్తూ జారీ చేయబడిన ఆర్డినెన్సు కూడా రాజ్యాంగ విరుద్ధమైందని యీ బెంచిలోని న్యాయమూర్తులలో అధిక సంఖ్యాకులు తీర్పు ఇచ్చారు.

ఈ తీర్పు అమలుపై తాత్కాలిక స్టే ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన దరఖాస్తును కూడా హైకోర్టు ప్రత్యేక బెంచి తోసిపుచ్చింది. అయితే తీర్పుపై సుప్రీం కోర్టుకు అపీలు చేసికొనడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతి ఇచ్చారు.

1968—69 పంజాబ్‌బడ్జెట్‌ఆమోదాన్ని పంజాబ్ విధానసభ ఆర్డికి కార్యకలాపాలను పరిమితంచేసే ఆర్డినెన్సును సవాలుచేస్తూ, దాఖలు చేయబడిన రెండు రిట్‌దరఖాస్తులను కోర్టు వారు ఆమోదించారు.

ప్రతిపక్షంలోని యునైటెడ్ ఫ్రంట్‌కు చెందిన డాక్టర్ బల్‌దేవ్ ప్రకాష్, మరో ఐదుగురు శాసనసభ్యుల తరపున ఒక రిట్‌దరఖాస్తును దాఖలు చేశారు. మాజీమంత్రి, యునైటెడ్‌ఫ్రంట్‌కు చెందిన మరో శాసనసభ్యుడు అయిన శ్రీ ఎస్. పి. దాంగ్ తరపున రెండవ దరఖాస్తును దాఖలు చేశారు.

ప్రత్యేక బెంచిలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ మెహర్‌సింగ్, న్యాయమూర్తులు శ్రీ హర్బన్‌సింగ్, శ్రీ డి. కె. మహాజన్, శ్రీ జె. ఎస్. బేడి, శ్రీ ఎస్. బి. కపూర్ ఉన్నారు.

తీర్పువెలువడిన వెంటనే, యీ తీర్పు అమలుపై తాత్కాలిక స్టేను మంజూరు చేయవలసినదిగా పంజాబ్ ప్రభుత్వం తరపున అప్పీలు దాఖలు చేశారు. స్టేయివ్వకపోతే, పరిపాలన అంతా స్తంభించిపోతుందని ప్రభుత్వం తరపు న్యాయవాది చెప్పారు. కాని స్టే యివ్వడాన్ని కోర్టువారు నిరాకరించారు.

అర్డినెన్సు చట్టసమ్మతము, రాజ్యాంగ సమ్మతము అని ప్రధాన న్యాయమూర్తి చెప్పారుకాని తక్కిన నలుగురు న్యాయమూర్తులు అర్డినెన్సు రాజ్యాంగవిరుద్ధమని తీర్పు ఇచ్చారు.

శ్రీ కపూర్ తీర్పుఇస్తూ, అర్డినెన్సులోని అంశాలు రాజ్యాంగం 189వ అధికరణ నాల్గవ క్లాజుకు భిన్నమైనదనీ, అందువల్ల యిది రాజ్యాంగవిహితమనీ పేర్కొన్నారు.

అర్డినెన్సు రాజ్యాంగబద్ధం కాదన్న శ్రీ కపూర్ తీర్పుతో న్యాయమూర్తులు శ్రీ హర్బన్‌సింగ్, డి. కె. మహాజన్, జె. ఎస్. బేడీ ఏకీభవించారు.

అప్రోప్రియేషన్‌బిల్లులను ద్రవ్యబిల్లులుగా సర్టిఫైచేసే అధికారం సభాపతికి మాత్రమే ఉన్నదని శ్రీ కపూర్ పేర్కొన్నారు.

అప్రోప్రియేషన్ బిల్లులపై ఉప సభాపతి యిచ్చిన సర్టిఫికెట్ చట్ట సమ్మతమైనది కాదని తెలిపారు.

రాజ్యాంగం 189 వ అధికరణ 4 వ క్లాజు ప్రకారం, శాసన సభ సమావేశంలో ఉండగా ఎప్పుడయినా సభలో కోరం లేకపోతే, కోరం ఏర్పడేవరకు సభను వాయిదా వేయడం గాని, సస్పెండ్ చేయడంగాని సభాపతి లేదా సభాపతిగా వ్యవహరించే వ్యక్తి యొక్క కర్తవ్యమనీ, అర్డినెన్సులో ఆక్షేపణీయమైన క్లాజుల ప్రకారం సభాపతికి ఆ అధికారాలను సహితం చెలాయించే వీలులేదనీ శ్రీ కపూర్ తెలిపారు.

ఈ విధంగా సభాపతికి రాజ్యాంగరీత్యా గల అధికారాలను తీసివేయడంవల్ల అర్డినెన్సు రాజ్యాంగ విరుద్ధమైనది అవుతున్నదని పేర్కొన్నారు.

డాక్టర్ బల్‌దేవ్ ప్రకాష్, మరో ఐదుగురు తరపున మాజీ కేంద్రమంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా, శ్రీ దాంగ్ తరపున శ్రీ ఆర్. కె. ఘర్ వాదించారు. పంజాబ్ ప్రభుత్వం తరపున శ్రీ ఎం. కె. నంబియార్ హాజరయ్యారు.

న్యాయశాఖచే పరిశీలన : ముఖ్యమంత్రి వెల్లడి

హైకోర్టు ప్రత్యేకబెంచి యిచ్చిన తీర్పును పరిశీలించవలసినదిగా పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణసింగ్‌గిల్ నేడు న్యాయశాఖను కోరారు.

అయితే తీర్పుపై వ్యాఖ్యానించడానికి శ్రీ గిల్ నిరాకరించారు.

తీర్పుపై తాత్కాలిక స్టే మంజూరును, సుప్రీంకోర్టుకు అప్పీలు అనుమతిని కోరినట్లు, ముఖ్యమంత్రి చెప్పారు.

తీర్పు వివరాలు

ప్రధాన న్యాయమూర్తి శ్రీ మెహర్‌సింగ్ తీర్పుయిస్తూ, సభాపతి తీర్పుప్రకారం రాజ్యాంగబద్ధంగాను, న్యాయశాస్త్రరీత్యాను సమావేశమైన శాసనసభ అప్రోప్రియేషన్ చట్టాలను రెంటినీ ఆమోదించలేదనీ, అందువల్ల యీ చట్టాలు రాజ్యాంగం ప్రకారం చెల్లవనీ పేర్కొన్నారు.

1968 మొదటి పంజాబ్ అర్డినెన్సు రాజ్యాంగబద్ధమైనదేనని, దీనిలో రాజ్యాంగ రీత్యా లోపం ఏమీలేదనీ ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. మార్చి 18వ సభాపతి ఇచ్చిన తీర్పును యీ కోర్టులో యీ వ్యవహారంలో ఆక్షేపించేవీలులేదనీ, ఆ తీర్పు ఖరారయినదనీ కూడా పేర్కొన్నారు.

ప్రధాన న్యాయమూర్తి తన తీర్పులో

(మిగతా 8 వ కాలంలో)

సాగర్‌కు 14 కోట్లు

1968 69 సంవత్సరానికి

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, మే 10: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 1968—69 సంవత్సరానికి 14 కోట్ల రూపాయలను యివ్వటానికి కేంద్రం అంగీకరించినట్లు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది.

ఇంతవరకు యీ ప్రాజెక్టుపై 1955 నుంచి 133 కోట్ల 24 లక్షల రూపాయలు ఖర్చు చేశారు.

—:o:—

అంచనాల సంఘం అధ్యక్షుడుగా వెంకట సుబ్బయ్య

న్యూఢిల్లీ, మే 10: 1968 మే 1వ తేదీ నుండి 1969 ఏప్రిల్ 30వ తేదీ వరకుగల సంవత్సరానికి అంచనాల సంఘం అధ్యక్షుడుగా పి. వెంకటసుబ్బయ్యను లోక్‌సభ సభాపతి శ్రీ సంజీవరెడ్డి నియమించారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 10 :

నేటి అత్యధిక ఉష్ణోగ్రత 112 డిగ్రీలు [ఫారన్‌హీట్] ఉన్నది.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఎన్నిక : ఉపనాయకుడుగా తిరుమలరావు

న్యూఢిల్లీ, మే 10: లంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ ఎం. తిరుమలరావు నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఉపనాయకుడుగా ఎన్నికైనారు.

తనతో పోటీ చేసిన శ్రీ కె. హనుమంతయ్యను ఆయన 40 వోట్లు తేడాతో వోడించారు.

పార్లమెంటు ఉభయ సభలనుండి ఆయనకు 145 వోట్లు వచ్చాయి.

రాజ్యసభనుండి కాంగ్రెస్ పార్టీ ఉపనాయకుడుగా ఎస్.ఎస్. మిశ్రా ఎన్నికైనారు.

ఇంతవరకు ఉపనాయకుడుగా వున్న హనుమంతయ్య తిరిగి పోటీ చేసి వోడిపోయారు.

శ్రీ మిశ్రా కూడా తిరిగి ఎన్నికకు పోటీ చేశారు. ఆయన తమతోపాటే చేసిన శ్రీ భార్గవానికు వోడించారు.

పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఆర్. పి. సిన్హా ఎన్నికైనారు. ఆయన శ్రీ ఎం. పి. శుక్లాను వోడించారు.

(యు.ఎన్.ఐ.)

—:o:—

ఢిల్లీలో కచ్ సత్యాగ్రహుల అరెస్టు

న్యూఢిల్లీ, మే 10: రాజధానిలో జనసంఘ్ మరికొన్ని యితర రాజకీయ పార్టీలు, ప్రారంభించిన కచ్‌తీర్పు వ్యతిరేక సత్యాగ్రహం సందర్భంగా నేడు కాషాయి టోపీలు ధరించి నినాదాలు చేస్తున్న 50 మంది సత్యాగ్రహులను అరెస్టు చేశారు.

పశ్చిమ నేపాల్‌లో రాకెట్ శిథిలాలు

లోక్‌సభలో స్వరణ్‌సింగ్ ప్రకటన: అవి చైనావో కావో తెలియదని వివరణ

న్యూఢిల్లీ, మే 10 :

నేపాల్ పశ్చిమోత్తర భాగంలో బి లోహవస్తువుకు సంబంధించిన భాగాలు ఇటీవల కనుగొనబడినవని, అవి అంచెల రాకెట్‌కు చెందిన భాగాలుగా కనబడుతున్నవని, అది చైనాకు చెందినదో కాదో తాను చెప్పజాలనని నేడు లోక్‌సభలో రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

శ్రీ టి. ఎన్. కౌల్ మరికొంతమంది సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సంబంధించి సమాధానమిస్తూ పైవిధంగా చెప్పారు.

ఈ యేడాది మార్చి చివరివారంలో చైనా సింకియాంగ్ రాష్ట్రంనుంచి బంగాళాఖాతం వైపునకు రాకెట్లు ప్రేలినదని రాకెట్ ముక్కలను తలపించే లోహపుముక్కలు నేపాల్ భూభాగంలో పడినవని వచ్చిన వార్తలను పురస్కరించుకుని సభ్యులు పై సావధాన తీర్మానం ప్రతిపాదించారు.

రాకెట్ భాగాల ముక్కలంటే గత మార్చి 25వ తేదీన నేపాల్‌లో కనుగొనబడినవట.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు శ్రీ స్వరణ్ సింగ్ సమాధానమిస్తూ, ఆ రాకెట్లు చైనాకు సంబంధించినవని చెప్పడానికి ప్రస్తుతం ఎట్టి ఆధారాలు లేవని చెప్పారు. దీనిపై మరింత సమాచారం సేకరించడానికి ప్రభుత్వం కృషిచేయగలదన్నారు.

చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి భారత్ అణ్వాయుధాలు తయారు చేయాలన్న సమస్యను సభ్యులు లేవనెత్తడానికి ప్రయత్నించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, చైనా ముప్పును ఎదుర్కొనడానికి భారత్ సన్నాహాలను గురించి చర్చించడానికి ఇంత స్వల్పవ్యవధిలో తనకు సాధ్యం కాదని అన్నారు.

రక్షణమంత్రి ఒక ప్రకటన చేస్తూ, గత మార్చి 52వ తేదీన రాత్రి 10.15 గంటలకు అరు అడుగుల కైవారం, మూడు అడుగుల ఎత్తుగల ఒక లోహపు వస్తువు పశ్చిమోత్తర నేపాల్‌లో సోఖాకు అయిదుమైళ్ళ దూరంలో బాల్మిచార్‌వద్ద కూలిపోయినట్లు ప్రభుత్వానికి వార్త చేరిందని తెలిపారు.

అది కూలిపోవడానికిముందు కాంతినంతగా వెలిగి, అప్పుడప్పుడు మంటలు కక్కుతూ బ్రహ్మాండమైన శబ్దంతో కూలిపోయినదని, కాపలాలున్న ఇరవైలాల ఆ ప్రాంతంలో నివశించేవారుగా ఇచ్చిన్నవని తమకు చేరిన సమాచారంలో కలదని చెప్పారు. ఈ సంఘటన గురించి నేపాల్ ప్రభుత్వం దర్యాప్తు జరుపుతున్నది.

శ్రీ మధులిమాయే ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఈ సంఘటన గురించి గత మార్చి నెలాఖరులోనే భారత ప్రభుత్వానికి సమాచారం చేరిందని, పైనాన్ తీర్మానం నోటీసు ఎచ్చిన తర్వాత కాదని చెప్పారు.

ఆ శిథిలాలను పోటో తీయడానికి నేపాల్ ప్రభుత్వం అనుమతి ఇవ్వనిమాట నిజమేనా అని ప్రశ్నించగా, మంత్రి సమాధానమిస్తూ శిథిలాలను పోటో తీయడానికి అనుమతించే విషయాన్ని నిర్ణయించవలసింది నేపాల్ ప్రభుత్వమే నన్నారు.

లోగడ భారత్‌లో కూడా అంచెల రాకెట్ భాగాలు కొన్ని కనుగొనబడినవని, వాటిని పోటోలు తీయడానికి భారతప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని ఆయన చెప్పారు.

సుఖాడియా ఎన్నిక

జనసంఘ్ సభ్యుని పిటిషన్ హైకోర్టుచే త్రోసివేత

జైపూర్, మే 10 — ఉదయపూర్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఎన్నిక చెల్లనేరదని శ్రీ భానుకుమార్ శాస్త్రి (జనసంఘం) దాఖలుచేసిన ఎన్నికల పిటిషన్ రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జగన్ నారాయణ నేడు త్రోసివుచ్చారు.

న్యాయమూర్తి నేడు జోధ్‌పూర్‌లో ఈ తీర్పు చెప్పారు.

ఉక్కు లావాదేవీలో కంట్రోలర్‌పై చర్య

న్యూఢిల్లీ, మే 10 : 1959 ఉక్కు లావాదేవీలలో మాజీ ఉక్కు మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం నిర్లక్ష్యి అనే సర్కార్ నిర్ణయాన్ని కేంద్రం ఆమోదించింది.

నాడు ఉక్కు, ఇనుము కంట్రోలర్ ఎ.ఎస్. జాన్ పైన పలికొందరు అధికారులపైన పిపార్టుమెంటు పరమ చర్యలు తీసుకోవాలన్నారు. సర్కారీనిర్ణయం నిరసిస్తూ ప్రభుత్వం నిర్ణయాన్ని నేడు లోక్‌సభ సభ్యుల ముందు ఉక్కుమంత్రి శ్రీ పి.సి. సేథీ ఉంచారు.

పంజాబ్ పరిస్థితి : అసెంబ్లీ సమావేశానికి పార్లమెంటు అవకాశమివ్వాలి

లోక్‌సభలో సభాపతి సంజీవరెడ్డి వాచన

న్యూఢిల్లీ, మే 10:

పంజాబ్ ద్రవ్యవినిమయ బిల్లు, గవర్నరు ఆర్డినెన్స్ చెల్లనేరదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా రాష్ట్రంలో ఏర్పడిన రాజ్యాంగ విషయక విషమ పరిస్థితిని పరిష్కరించుకోడానికి పార్లమెంటు, పంజాబ్ శాసన సభ్యులకు ఒక అవకాశం ఇవ్వాలని, లోక్‌సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు తీర్పు ఇచ్చారు.

పంజాబ్ పరిణామాలపై దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ అంతకుముందు సభలో ఒక ప్రకటన చేశారు. ఆ పై యీ సమస్యను గురించి చర్చించడానికి సభాకార్యక్రమాలను వాయిదా వేయాలంటూ శ్రీ నాథ్‌పాయ్ (పి. ఎస్. పి.) ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

దేశీయాంగ మంత్రి రాజీనామా యివ్వాలని శ్రీ నాథ్‌పాయ్ కోరారు. శాసన సభాపతి జస్టిస్ పై చేయక పోవడంవల్ల పరిస్థితి పరిష్కరించి నెలకొనడంలో ప్రభుత్వం అలసిపోయిన్నట్లు పిస్తున్నదని, పరిస్థితిని చేజిక్కించుకోడానికి సంబంధించి హైకోర్టు "మొన్నెన్నడూలేని సమయ పరిస్థితి"నర్పడడానికి అలానే కారకులని శ్రీ నాథ్‌పాయ్ నిందించారు.

పంజాబ్ అసెంబ్లీ సమావేశం

గవర్నర్‌కు ముఖ్యమంత్రుల సలహా

చండీగఢ్, మే 10: పంజాబ్ విధానసభను 'సాధ్యమైనంత త్వరగా' సమావేశపరచవలసిందిగ, ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్ గిల్ గవర్నర్ శ్రీ పావలేకు సలహా యిచ్చారు.

శ్రీ గిల్ నేడు సాయంత్రం రాష్ట్ర గవర్నరుతోనూ తమ సలహా అందించారు.

ఆ తర్వాత అధికార యు. ఎస్. పి పరిషత్‌తో సమావేశమై, సమావేశం లేదని తాను సూచించలేదని, రాష్ట్ర రాజ్యాంగ సమస్యను, చట్టపరమైన అడ్డంకులు అధిగమించి, రాజ్యాంగ బద్ధంగా లేదు. అందువల్ల అది చెప్పాడు.

"ఇదివరకు తీర్పులతో ఏమంటే శాసన సభ సమావేశం రాజ్యాంగరీత్యాను, న్యాయశాస్త్రరీత్యాను లేదని అనగా ప్రకటించిన అర్థం. మరి సమావేశం జరిగనేలేదు. ఏ అర్థాన్ని బట్టయితే, సభ్యులుగానో ఎవరైనా నిర్ణయిస్తే, రాష్ట్ర రాజ్యాంగ సమస్యను, చట్టపరమైన అడ్డంకులు అధిగమించి, రాజ్యాంగ బద్ధంగాలేదు. అందువల్ల అది చెప్పడమే.

"ఇదివరకు తీర్పులతో ఏమంటే శాసన సభ సమావేశం రాజ్యాంగరీత్యాను, న్యాయశాస్త్రరీత్యాను లేదని అనగా ప్రకటించిన అర్థం. మరి సమావేశం జరిగనేలేదు. ఏ అర్థాన్ని బట్టయితే, సభ్యులుగానో ఎవరైనా నిర్ణయిస్తే, రాష్ట్ర రాజ్యాంగ సమస్యను, చట్టపరమైన అడ్డంకులు అధిగమించి, రాజ్యాంగ బద్ధంగాలేదు. అందువల్ల అది చెప్పడమే. (యు.ఎన్.ఐ.)

(3 వ కాలం తరువాయి)

ఇంకా ఇలా పేర్కొన్నారు:

"రాజ్యాంగరీత్యాను, న్యాయశాస్త్రరీత్యాను మార్చి 18వ అసెంబ్లీ సమావేశం జరగలేదు. ఎందుచేతనంటే, అసెంబ్లీ వోరోగ్ చేయబడకుండా ఇంకా సమావేశంలో ఉన్న సమయంలోనే, దానిని సమావేశపరచాలని సభాపతి నిర్ణయించారు. శాసనసభను సమావేశపరుస్తూ, జారీచేసిన ఎత్తుకు రాజ్యాంగబద్ధంగాలేదు. అందువల్ల అది చెప్పాడు.

ఢిల్లీలో అగ్నిప్రమాదం

లక్షల రూపాయల ఆస్తినష్టం

న్యూఢిల్లీ, మే 10 : మథురా రోడ్‌లో గల ఎగుమతి ఉత్పత్తుల ప్రదర్శనశాలలోని అనేక "స్టాల్సు" అగ్నిప్రమాదానికి గురిఅయినాయి. గతరాత్రి అగ్నిక్రీళలు అదుపుతప్పినట్లు యీ 'స్టాల్సు'వల్ల నష్టం కొన్నిలక్షల రూపాయలతో వుంటుందని అంచనా.

అగ్నిమాపకదళాలకు యీ మంటలను అదుపు చేయడానికి 2 గంటలసేపు పట్టింది.

ఈ ప్రమాదం ఎలా సంభవించిందో దర్యాప్తు చేయబడుతున్నది.

దక్షిణాదిన పార్లమెంటు సమావేశం ఏర్పాటు సమస్య

18 మంది పార్లమెంటు సభ్యులతో పరిశీలక సంఘం : శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 10:

దక్షిణాదిన పార్లమెంటు సమావేశం ఒకటి ఏర్పాటు చేయగల అవకాశాలను పరిశీలించేటందుకు ప్రభుత్వం 18 మంది పార్లమెంటు సభ్యులతో ఒక సంఘాన్ని నియమిస్తున్నట్లు నేడు రాజ్యసభలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాంసుభాగ్‌సింగ్ ప్రకటించారు.

ఈ పరిశీలక సంఘం చెయిర్మన్ శ్రీ ఎస్. ఆర్. రాణే. ఈ విషయంపై శ్రీ ఆర్. పి. కైతాన్ మరో యిద్దరు సభ్యులు ప్రశ్న వేసినప్పుడు శ్రీ రామ్ సుభాగ్‌సింగ్ పై ప్రకటన చేశారు. ఈ సంఘంలోని సభ్యులలో 12 మందిలోక్ సభకు చెందినవారు. తతిమ్మావారు రాజ్యసభకు చెందినవారు. వారి పేర్లుయివి : శ్రీయుతులు ఎస్. ఆర్. రాణే, డైపాయిన్‌సేన్, జి. ఎస్. ధిల్లాన్, టి. సాంబశివన్, జె. యస్. హజారికా, కె. యస్. అంబాజగన్, రాబిరాయ్ బి. రాజమోహన్, నాథ్ పాయ్, కె. ఎస్. కౌశిక్, ప్రకాశ్ వీర్‌శాస్త్రి, నీరంతా లోక్‌సభకు చెందినవారు. రాజ్యసభ సభ్యులు ఆరుగురి పేర్లు ఇవి: కర్నల్ టి. హెచ్. జైదీ, ఓం మెహతా, ఆర్. ఎస్. దూగార్, అచాత మీనన్, కె. పి. సుబ్రహ్మణ్య మీనన్, కోట పున్నయ్యగారులు ఈ పరిశీలక సంఘం సభ్యులు.

విశాఖపట్నంలో నీటి కటకట

—పరిశ్రమలకు యిబ్బంది

(స్వకీయ నివేదిక)

విశాఖపట్నం, మే 10—విశాఖపట్నంలో మంచినీటి కొరత నిర్మదింది. రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన హామీలు పూర్తి కానిందు లేనందున ఇక్కడి ప్రభుత్వ రంగం సంస్థలు, భారీ పరిశ్రమలు ఈ నీటి కొరతవల్ల కొన్ని పరిశ్రమలు పూర్తిగా నిలిచేయలేక పోతున్నాయి.

గోస్తని రిజర్వాయర్ ప్రస్తుతం నగర పరిశ్రమకు సంస్థలు మాత్రమే కాక ఇరవై నీరు సరఫరా చేయగలదు. కొట్టగా నిర్మాణం కానున్న కాలేజి నీటి సరఫరా ఉంది. దేశపు సంస్థ సెనియర్ నిర్వహణాధికారి, దేశపు ఫిర్యాదులపై ప్రజారోగ్యశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ సి. వి. రావు ప్రస్తుతం దర్యాప్తు జరుపుతున్నారు. ఉన్నత అధికారుల సమక్షి దర్యాప్తులు జరిపారు.

గోస్తని రిజర్వాయర్ నిండుచేయడంగల నీటి పథకంపై సరిగ్గా పనిచేయ లేకపోవడం వల్ల పరిశ్రమకు నీళ్లు బాగా నష్టపోయినవిధంగా ఉంది. నీటి నిల్వయి పథకంపై పరిశ్రమకు నీళ్లు గట్టి, పోయిని తీరుతున్నాయి. గోస్తని రిజర్వాయర్ నిండుతుంటే అదనంగా కలిగి. గోస్తని పైనుండే ఆధారపడిన అనేకవల్ల, యిబ్బందికరమైనవి. గోదావరి నుంచి రిజర్వాయరుకు కాలువ త్రవ్వడానికి అనేక పరిశ్రమలు మూతపడేయవలసి వస్తుంది. కొత్త పరిశ్రమకు నీళ్లు ముందుకు రారు.

పశ్చిమ నేపాల్‌లో రాకెట్ శిథిలాలు

లోక్‌సభలో స్వరణ్‌సింగ్ ప్రకటన: అవి చైనావో కావో తెలియదని వివరణ

న్యూఢిల్లీ, మే 10 :

నేపాల్ పశ్చిమోత్తర భాగంలో బి లోహవస్తువుకు సంబంధించిన భాగాలు ఇటీవల కనుగొనబడినవని, అవి అంచెల రాకెట్‌కు చెందిన భాగాలుగా కనబడుతున్నవని, అది చైనాకు చెందినదో కాదో తాను చెప్పజాలనని నేడు లోక్‌సభలో రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

శ్రీ టి. ఎన్. కౌల్ మరికొంతమంది సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సంబంధించి సమాధానమిస్తూ పైవిధంగా చెప్పారు.

ఈ యేడాది మార్చి చివరివారంలో చైనా సింకియాంగ్ రాష్ట్రంనుంచి బంగాళాఖాతం వైపునకు రాకెట్లు ప్రేలినదని రాకెట్ ముక్కలను తలపించే లోహపుముక్కలు నేపాల్ భూభాగంలో పడినవని వచ్చిన వార్తలను పురస్కరించుకుని సభ్యులు పై సావధాన తీర్మానం ప్రతిపాదించారు.

రాకెట్ భాగాల ముక్కలంటే గత మార్చి 25వ తేదీన పశ్చిమోత్తర నేపాల్‌లో కనుగొనబడినవట.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు శ్రీ స్వరణ్ సింగ్ సమాధానమిస్తూ, ఆ రాకెట్లు చైనాకు సంబంధించినవని చెప్పడానికి ప్రస్తుతం ఎట్టి ఆధారాలు లేవని చెప్పారు. దీనిపై మరింత సమాచారం సేకరించడానికి ప్రభుత్వం కృషిచేయగలదన్నారు.

చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి భారత్ అణ్వాయుధాలు తయారు చేయాలన్న సమస్యను సభ్యులు లేవనెత్తడానికి ప్రయత్నించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, చైనా ముప్పును ఎదుర్కొనడానికి భారత్ సన్నాహాలను గురించి చర్చించడానికి ఇంత స్వల్పవ్యవధిలో తనకు సాధ్యం కాదని అన్నారు.

రక్షణమంత్రి ఒక ప్రకటన చేస్తూ, గత మార్చి 52వ తేదీన రాత్రి 10.15 గంటలకు అరు అడుగుల కైవారం, మూడు అడుగుల ఎత్తుగల ఒక లోహపు వస్తువు పశ్చిమోత్తర నేపాల్‌లో సోఖాకు అయిదుమైళ్ళ దూరంలో బాల్మిచార్‌వద్ద కూలిపోయినట్లు ప్రభుత్వానికి వార్త చేరిందని తెలిపారు.

అది కూలిపోవడానికిముందు కాంతినంతగా వెలిగి, అప్పుడప్పుడు మంటలు కక్కుతూ

టెండరు నోటీసు

యానాం స్కూలులోని పేద బాలురకు మధ్యాహ్నము భోజనము పెట్టుటకు స్టీలు చేసిన టెండర్లు పిలవబడుచున్నవి. దయచేత్తురు. 500 లు కట్టవలెను. చలానాతో టెండరు 23—5—68 తేదీలోగా డెలిగేటు టు ది డి.పి.ఐ., యానాంవారికి పంపవలెను. టెండరు సుమారు విలువ రు. 1200 లు (అక్షరాల పండ్రెండు వేల రూపాయలు) పూర్తి వివరములు క్రింద సంతకమైన వారివద్ద ఆఫీసు పని వేళలు నాలుగులో తెలిసికొనవచ్చును.

(సం.) యం. సుజేత్‌కుమార్, డెలిగేటు టు ది డి. పి. ఐ., యానాం.

అమ్మకము

లిక్విడేటర్ కార్యాలయము
ది హైదరాబాద్ అగ్రికల్చరల్ అండ్ ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్ (సొసైటీ ఎ.ఎ.సి.ఎ. లి.)
'Haca House', opp. Public Gardens, Hyderabad.
Grams: HACA. Phone: 32661

ఈ క్రింద తెలిపిన భూమిని, ఉక్కుసామగ్రి, విడిభాగములు, వ్యవసాయ యంత్ర పరికరములు వగైరా మా ఆవరణలో అమ్మకమునకు సిద్ధముగనున్నవి.

వ్యవసాయ పరికరములు అనగా బుష్ (దేకర్ మువ్వర్, బోర్డు నాగళ్లు, టిన్ నాగళ్లు, పాటాట్ డిగ్గరు (ఫెర్గూసన్) రసిక్ గట్టర్, సీడ్ డ్రిల్స్, (ట్రాక్టరు విడిభాగములు, నీళ్లుంచే లాగుడు నాగళ్లు, కేస్ క్రషర్లు, టాంజి ఆయిల్ ఇంజన్, ఆయిల్ ఇంజనులు, పంపులు 3", 4", 5", 6"ం విడిభాగములు, వ్యోరి టిన్‌వెల్ పంపు, పుల్‌వాల్వులు 4", 5", ఫెర్టిలైజరు పరికరములు అనగా సాక్ (టక్, హోప్ (గేడర్ వగైరాలు. నాగళ్లు, పేర్ పాయింటర్లు, అగ్రిమాపకయంత్రములు, జెన్సటనర్ డూప్లికేటింగ్ యంత్రము, బ్రవున్ వింగు కాల్యుకులేటర్, టైర్లు వగైరాలు.

ఎం. విష్ణుమూర్తి M.A.,L.L.B.
డిప్యూటీ రిజిస్ట్రార్ / లిక్విడేటర్.
తేది 6—5—68

కావలెను

ఆంధ్ర నలంద వోరియంటల్ హైస్కూలు గుడివాడలో గవర్నమెంటు స్కేలుపై పని చేయుటకు దిగువ ఉపాధ్యాయుండుండి. ది. 31—5—68 తేది లోపల అప్లికేషన్లు కోరబడుచున్నవి. యోగ్యతలనుబట్టి ఉద్యోగములు భాయపర్చబడును. అప్లికేషన్ రాసి ఒక దానిని ఇన్స్పెక్టర్ ఆఫ్ వోరియంటల్ స్కూల్సు వారికి పంపుకొనవలెను.

1. అనుభవము గల హెడ్మాస్టర్— 1
(Account test passed below 55 years of age)
2. సైన్సు, లెక్కలు టి. యు. డి — 1.
3. గ్రేడ్ I సంస్కృత పండితులు — 2.
4. గ్రేడ్ II సంస్కృత పండితులు — 2.
5. హయ్యర్ గ్రేడ్ P. E. T. — 1.

(సం.) డా. ఎం. నారాయణరావు, M. B. B. S. ప్రెసిడెంటు.
గుడివాడ 3.5.68.

తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి
(ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు)
వేలం అమ్మకం

ఈ క్రింది అయిటములు విక్రయించుటకై టి. టి. డి. (ట్రాన్స్‌పోర్టు వర్క్‌షాప్, కే. టి. రోడ్, తిరుపతి యందు — తేది 22—5—1968 బుధవారము, ఉదయం 10 గంటలకు బహిరంగ వేలము జరుపబడును.

J. బండ్లు : "ఉన్నవి ఉన్నట్లే, ఉన్నచోటనే" అను పద్ధతిమీద.

బస్సుల ఉత్పత్తి పేరు	డబ్ల్యు. బి.	మాడల్	సంఖ్య
లేలాండ్	203"	1955 / 1956	3
లేలాండ్	163"	1960	2
బెన్‌జ	166"	1960	6
డాడ్జి	165"	1961	3
డాడ్జి	165"	1962	7
బెడ్‌ఫోర్డ్	167"	1960	7
బెడ్‌ఫోర్డ్	167"	1963	6
బెడ్‌ఫోర్డ్	167"	1964	2
ఫోర్డ్	165"	1963	1
అంబాసిడర్ కార్లు	—	1960 / 1961	2
ఫోర్డ్ వాన్		1947	1
ఇంటర్సెప్షన్ (ట్రాక్టర్		1956	1

II. ఫోర్డ్ బెడ్‌ఫోర్డ్, జోర్డ్, ఇంటర్సెప్షన్ మరియు స్టడిబేకర్ బస్సులు మరియు హార్వెస్ట్ కార్లకు (ఉపయోగించని) కొత్త విడిభాగములు.

III. 7.00 × 20, 500—520 × 14 పరిమాణములలో ఉపయోగించని కొత్త టైర్లు మరియు ట్యూబులు.

IV. ఉపయోగము లేని తుక్కు సామగ్రి బస్సు టైర్లు, మరియు ట్యూబులు, బ్యాటరీలు, బాల్ బేరింగ్‌లు, (205 రబర్ కపాసిటీ) మరియు ఇతర విడిభాగములు.

పై సామగ్రి తేది 16 మే నుండి 21 మే వరకు ఉ. 8 నుండి సా. 5 గంటలవరకు టి. టి. డి. (ట్రాన్స్‌పోర్టు వర్క్‌షాప్, కే. టి. రోడ్, తిరుపతి యందు తనిఖీకి లభించును.

వేలము షరతులు మరియు యితర వివరములు జనరల్ మేనేజర్, టి. టి. డి. (ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు, తిరుపతి వారినుండి పొందవచ్చును.

తిరుపతి, 6—5—68 } కే. ఉమాపతి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఎన్నికలు
ఉపనాయకి పదవులకు తీవ్రమైన పోటీ

న్యూఢిల్లీ, మే 9: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలోని పదవులకు ఎన్నికలు దగ్గర పడడంతో ఆయాపదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు నేటితోజు అంతా తీవ్రమైన ప్రచారం సాగించారు.

ఉపనాయకుల గడువు నేటితో ముగియడంతో రెండు ఉపనాయకుల పదవులకు, మూడు కార్యదర్శి పదవులకు పోటీ తీవ్రంగా వుండే సూచనలు కన్పిస్తున్నాయి.

ఉపనాయకుని పదవులకు శ్రీయుతులు కె. హనుమంతయ్య, శ్రీ ఎం. తిరుమలరావు, డి. సి. శర్మ (లోక్‌సభ) ఎం. పి. దాస్వన, అబ్దుల్‌ఆలీఖాన్, శ్యామ్‌నందన్‌మిశ్రాలు (రాజ్యసభ) పోటీ చేస్తున్నారు.

లుప్తులు పోతే, ఉపనాయకులుగా శ్రీ హనుమంతయ్య, శ్రీ మిశ్రా వున్నారు.

కోశాధికారిగా శ్రీ ఆర్. పి. కైతాన్ ఎన్నికలు బట్టు ప్రకటించారు.

కాకపోతే 94 స్థానాలకు 46 మంది పోటీ చేస్తున్నారు.

ప్రతిఫలం పొందదగు పదవులు
సమగ్రమైన బిల్లు తేవాలని సూచన

న్యూఢిల్లీ, మే 9: ప్రతిఫలంపొందదగు పదవుల విషయంలో ప్రభుత్వం సమగ్ర మైన బిల్లుకొటి తీసుకురావడం అవసరమని ఈ వ్యవహారానికి సంబంధించిన పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సంఘం నొక్కి చెప్పింది.

సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. దాసే లోక్ సభకు తమ సంఘం తృతీయ నివేదికను నేడు సమర్పిస్తూ సంఘం ఏర్పాటుకు ఆమోదంగా శాసనప్రవేశపెట్టబడవలసుకు విచారం వ్యక్తం చేశారు. ప్రమాణం పార్లమెంటు వచ్చే సమావేశం ప్రారంభమయ్యేలోగానైనా, న్యాయశాఖ ఒకబిల్లును రూపొందించగలదన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

వ్యాపారము

స్విస్ తయారైన 17 జ్యూయల్ రోలెక్స్ వాచ్ విక్రయించి 20% కమిషన్ పొందండి. షరతులకు మరియు శాంపిల్ వాచీకి వ్రాయగోరదగినది. Japex India (watch) P.B. 1405, (AVP-15) Delhi-6.

గుడివాడ మునిసిపాలిటి
కి-టెండరు నోటీసు

1968—69 సంవత్సరమునకు ఈ మునిసిపాలిటికి సంబంధించిన ముద్రణ పనులు చేయుటకుటేలవేసిన టెండర్లు 18—5—68 తేది సా. 3 గంటలలోగా ఈ క్రింది సంతకపు దారునికే కోరబడుచున్నవి.

టెండరు డాక్యుమెంట్లు, టెండరు షరతులు రు. 2/— చెల్లించి అన్ని పని రోజులలోను గుడివాడ మునిసిపల్ ఆఫీసు నుంచి పొందవచ్చును.

(సం.) వై. వి. సుబ్బారావు, తే. 8—5—68 సెక్రటరి.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
ప్రకటన నెం. (1) 1968_69

సరసరి రిక్రూట్‌మెంటుద్వారా, ఆంధ్రప్రదేశ్ ఇండియన్ మెడికల్ సర్వీసులో స్పెషల్ ఆఫీసరు, ఇండియన్ మెడికల్, ఉద్యోగములందు నియమింపబడుటకై తేది 7—6—68 సా. 5 గంటల వరకు దరఖాస్తులు అందుకొనబడును.

అర్హతలు : గుర్తింపబడిన సంస్థ నుండి ఆయుర్వేద లేక యునాని మెడికల్‌నందు పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ, లేక డిప్లొమా, లేక డిప్లొమా పొందియుండవలెను. లేక ఇందుకు సమానమైన (ఇండియన్ లేక విదేశీ) అర్హతలు పొందవలెను. పోస్టు గ్రాడ్యుయేటు డిగ్రీ పొందినవారికి ప్రాధాన్యత చూపబడును. ఇంగ్లీషు మరియు తెలుగు భాషలు చక్కగా రాయగలుగుచుండవలెను. (iii) ఆయుర్వేద లేక యునాని సంస్థలలో, జీనియంద్వారా సమానము అయిన యేండ్లు పరిపాలనానుభవము పొందవలెను. వయస్సు : తేది 1—7—68న లేదీనాటికి 18 యేండ్లకు పైన మరియు 45 యేండ్లకు లోపుగను వుండవలెను. హెచ్చు వయోపరిమితి సడలింపులు చూపబడు పర్సులు తరగతులు, "అభ్యర్థులకు కమిషన్ వారు ఇచ్చిన సలహాలు వగైరాలు" —యందు వివరింపబడి యున్నది. జీతము స్కేలు : రూ. 600—40—1000.

పూర్తి వివరములు మరియు దరఖాస్తు ఫారము కావలసినవారు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారినుండి ఉద్యోగము పేరు తెలుపుతూ అభ్యర్థన పంపి పొందవచ్చును. ఆ అభ్యర్థనలో పాలు 4—5—1968 తేదీన లేక అటు తరువాత ఆసిస్టెంటు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారికి చెల్లింపబడునట్లుగా రు. 1/— క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డరును మరియు 25 పైసల స్టాంపు అంటించిన స్వంత చిరునామా గల 25 × 10 సైజు గల కవరును జతపర్చి పంపవలెను. సరిగా పూర్తిచేయని అభ్యర్థనలు పరిశీలింపబడవు.

కంచికచర్ల కేసు సెషన్స్‌కు నివేదన
గన్నవరం జుడిషియల్ మేజిస్ట్రేటు ఉత్తర్వు

గన్నవరం, మే 9: కంచికచర్ల హత్యకేసు ప్రాథమిక విచారణ చేసిన గన్నవరం మొదటి తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ ఎస్. వి. సుబ్బయ్యశాస్త్రి ముద్దాయిలందరి మీద సాక్ష్యాన్నిబట్టి రికార్డును బట్టి న్యాయంగా నేరారోపణలు ముద్రవే నట్లు, భారిమ్నూలుంకా పూర్తి వివరణనిమిత్తం సెషన్సు కోర్టుకు కమిట్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

ముద్దాయిలందరు ఉత్తరి సాక్ష్యమున్నారని కోర్టు వారికి తెలియచేశారు. మొదటి యిద్దరి ముద్దాయిల తరపున యిద్దరి సాక్షులు 3 నుండి 7 వ ముద్దాయిల తరపున సాక్షులు జాబితా రేపటిరోజు అనగా 10 వ తేదీ దాఖలు చేస్తామని తెలియచేశారు. కోర్టువారు అందుకు అంగీకరించారు.

ముద్దాయిలందరు తమ తరపున వాదనకు న్యాయవాదులను ఏర్పాటు చేసుకోగలమని కూడా కోర్టువారికి తెలియజేశారు.

కోర్టు ఉత్తర్వు

ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన రికార్డును, ప్రాసిక్యూషన్ తరపు చెప్పబడిన సాక్ష్యాన్ని ముద్దాయిలు చెప్పినదాన్ని, యిరువైపుల జరిగిన వాద ప్రతివాదనలను పేర్కొని జ్యుడిషల్ మేజిస్ట్రేటు తమ ఉత్తర్వులో "ఇందు పొందుపరచిన కారణాల వల్ల ముద్దాయిలకు పూర్తి విచారణకు కమిట్ కావాలని అభిప్రాయపడుతున్నారు. 1 నుండి 7 ముద్దాయిల మీద ఇ. పి. సి. 147 వ సెక్షన్ క్రింద, 1 వ ముద్దాయి మీద 348 క్రింద 7 వ ముద్దాయి మీద 109 లో కలిపి 348వ సెక్షన్ క్రింద, 2 నుండి 7 వ ముద్దాయిల మీద 149 లో కలిపి 348 వ సెక్షన్ క్రింద, 1 నుండి 4 ముద్దాయిలమీద 330 క్రింద, 5 నుండి 7 ముద్దాయిల మీద 149 లో కలిపి 330 క్రింద, 3వ ముద్దాయి మీద 331, 302 సెక్షన్‌ల క్రింద, 6 వ ముద్దాయి మీద 109 లో కలిపి 331 వ సెక్షన్, 302 వ సెక్షన్ క్రింద, మొదటి యిద్దరు, 4 నుండి 7 ముద్దాయిలమీద 149 లో కలిపి 302, 149 లో కలిపి 331, ఫర్థర్ హేబియస్ కార్పస్ ముద్దాయిలందరికి యీ వార్తలు చదివి వినిపించబడ్డాయి. వారందరిని నోటిద్వారా గాని, లిఖిత పూర్వకంగా గాని, వివరణలో తమ తరపున సాక్ష్యం చెప్పే వ్యక్తులను సమన్ చేసిందుకు పేర్లు దాఖలు చేయబడ్డాయి. 3 నుండి 7 వ ముద్దాయిల తరపున సాక్షులు జాబితా రేపటిరోజు అనగా 10 వ తేదీ దాఖలు చేస్తామని తెలియచేశారు. కోర్టువారు అందుకు అంగీకరించారు.

ముద్దాయిలందరు తమ తరపున వాదనకు న్యాయవాదులను ఏర్పాటు చేసుకోగలమని కూడా కోర్టువారికి తెలియజేశారు.

ప్రతిఫలం పొందదగు పదవులు
సమగ్రమైన బిల్లు తేవాలని సూచన

న్యూఢిల్లీ, మే 9: ప్రతిఫలంపొందదగు పదవుల విషయంలో ప్రభుత్వం సమగ్రమైన బిల్లుకొటి తీసుకురావడం అవసరమని ఈ వ్యవహారానికి సంబంధించిన పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సంఘం నొక్కి చెప్పింది.

సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. దాసే లోక్ సభకు తమ సంఘం తృతీయ నివేదికను నేడు సమర్పిస్తూ సంఘం ఏర్పాటుకు ఆమోదంగా శాసనప్రవేశపెట్టబడవలసుకు విచారం వ్యక్తం చేశారు. ప్రమాణం పార్లమెంటు వచ్చే సమావేశం ప్రారంభమయ్యేలోగానైనా, న్యాయశాఖ ఒకబిల్లును రూపొందించగలదన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

విజయవాడలో అగ్నిప్రమాదం
విందుపేటలో 60 గృహాలు పరశురామప్రీత

విజయవాడ, మే 9: నేటిరాత్రి సుమారు 11.15 గంటలకు స్థానిక విందుపేటలో అగ్నిప్రమాదం సంభవించి సుమారు 60 గృహాలు దగ్ధమైనాయని. సుమారు 150 కుటుంబాలు నిరాశ్రయులైనారు.

ఆకస్మికంగా సంభవించిన ప్రమాదం తీవ్రత తెలియరాలేదు. అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో గాలి సరిగా లేకపోవడం వల్ల మంటలను అదుపులోకి తెచ్చుటం కష్టంగా వున్నదని అక్కడి ప్రజలు తెలిపారు. నిరాశ్రయులైన కుటుంబాలకు తీరని నష్టం సంభవించిందని స్థానికులు చెప్పుకుంటున్నారు.

—:o:—

ముఖ్యమంత్రి ఢిల్లీ రాత్రి

న్యూఢిల్లీ, మే 9: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సైనికులతో మాటాడుతూ నేటి సాయంకాలం యిక్కడ వచ్చారు.

శ్రీ రెడ్డి మొదట ఉదకమండలం వెళ్ళి దాహమనుకుని తర్వాత ఆ ఉద్దేశ్యాన్ని మార్చుకున్నారు.

ఆయన రేపు సాయంకాలం సైనికులతో జయులుదేరి వెళ్ళేలోగా ప్రధానమంత్రిని, హోమ్ యాంగ్ మంత్రిని, ఇతర కేంద్రమంత్రులను అయన కలవనున్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి రాజీనామా ఫలితంగా కేంద్రమంత్రి పదవులలో ఏర్పడిన ఖాళీని భర్తీచేసే విషయమై శ్రీ బ్రహ్మానందరెడ్డి అభిప్రాయాలను ప్రధాని తెలుసుకోవచ్చునని తెలియజేశారు.

విద్యారంగంలో విస్తరణ తగదు
రాష్ట్రపతి హితవు: ఉన్న సంస్థలను అభివృద్ధి పరచుకోవాలని సూచన

జైపూర్, మే 10—విద్యారంగంలో విస్తరణ కార్యక్రమాలకు ప్రాముఖ్యం ఇవ్వకుండా, విద్య సంస్థలను అభివృద్ధి పరచేందుకు కృషి జేయాలని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ నేడు ఇక్కడ తెల్పారు.

విద్యా సంస్థలలో ఒక క్రమపద్ధతి మంచి విద్యార్థులను చేర్చుకోనకాడికి, అయిన కాడికి విద్యార్థులను చేర్చుకున్నట్లయితే ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మధ్య అంతరం బందాలు తగ్గిపోతాయని కూడా ఆయన అన్నారు.

విద్యార్థుల సంఖ్య పెరగితంగా పెరిగితే వారి స్వభావాలను ఉపాధ్యాయులు అర్థం చేసుకొనలేక పోతారని దానివల్ల విద్యార్థులు సగితి దెబ్బతినుటంటుందని కూడా డాక్టర్ జాకిర్ హుసేన్ ఇక్కడ మహారాజ బాబా బార్థ్ సింగ్ బాలికల హయ్యర్ సెకండరీ పాఠశాలకు వార్షికోత్సవాలకు ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు. విద్యార్థులకు తమ అభిరుచులను అభివృద్ధి పరచుకునే అవకాశాలు ఉండాలనీ, లేకపోతే వారు తమ సృజనాత్మక శక్తిని కోల్పోతారనీ కూడా రాష్ట్రపతి తెల్పారు.

ఇతరులతో పోల్చుకుని, పోటీపడే అలవాటును విడనాడవలసిందని డాక్టర్ హుసేన్ విద్యార్థులకు సలహా ఇచ్చారు.

ఈ సూచన వ్యక్తులకు, సంస్థలకు, దేశానికి కూడా వర్తిస్తుందనీ, మనిషివారు తమతో తమనే పోల్చుకుని, రాజంతోపాటు తాము సాధించిన అభివృద్ధిని అంచనా వేసుకోవాలనీ కూడా ఆయన అన్నారు.

ఈ నాడు విద్య కేవలం బుద్ధికి మాత్రమే శిక్షణ ఇస్తున్నదనీ, అది వ్యక్తి యొక్క శారీరక, మానసిక అవసరాలను తీర్చాలనీ రాష్ట్రపతి వివరించారు.

రాజస్థాన్ గవర్నర్ శ్రీ హనుకుంసింగ్ ప్రసంగిస్తూ విద్యావంతులు కాయకష్టాన్ని ఏవగించుకుంటున్నారనీ, ఈ దోరణి వృద్ధి చెందితే సమాజానికి చిక్కులు కలుగుతాయనీ తన్నారు. ఈనాడు దేశంలో విద్యావంతులైన యువకులలో నైరాశ్యం ప్రబలిందనీ. తాము పెట్టుకున్న లక్ష్యం నెరవేరనప్పుడు వారు ఆందోళనలకు పాల్పడుతున్నారని వివరించారు. విద్యావంతులైన యువకులను ఇతోధికంగా వినియోగించుకోవడం ఎలా అన్న విషయాన్ని గూర్చి విద్యావేత్తలు ఆలోచించాలన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బీహాన్‌లాల్ సుఖాడియా రాష్ట్రపతికి స్వాగతం చెబుతూ ఒకప్పుడు విద్యారంగంలో బాగా వెనుకబడి ఉన్న రాజస్థాన్ ఇప్పుడు మంచి ప్రగతిని సాధించిందనీ, త్వరలో అది అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీ చేయగలదనీ అన్నారు.

మహారాజా జైసింగ్ విగ్రహావిష్కరణ

నివాసయోగ్యం సమీపంలో నెలకొల్పిన మహారాజా జైసింగ్ విగ్రహాన్ని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ నేడు ఆవిష్కరించడంతో రాజస్థాన్, ఆ పట్టణ నిర్మాతను నేడు గౌరవించినట్లు అయింది. ఈ విగ్రహం ఎత్తు 30 అడుగులు.

మహారాజా జైసింగ్, 1727 లో జైపూర్ పట్టణాన్ని నిర్మించారు.

"భారతమాత పుత్రులలో ఒక క్రమబద్ధమైన జీవనం మనం ఉదాత్తగా భక్తిగా జీవించడం తీర్చుకుంటున్నాం." అని డాక్టర్ హుసేన్ అన్నారు.

ఢిల్లీకి రాష్ట్రపతి ప్రయాణం

రాష్ట్రపతి ఈ ఉదయం ఇక్కడనుంచి సిమ్లానికి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. గవర్నర్ శ్రీ హనుకుంసింగ్, ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, జైపూర్ మహారాజు, మహారాణి, కాబినెట్ మంత్రులు, సీనియర్ అధికారులు విమానాశ్రయానికి వచ్చి రాష్ట్రపతికి వీడ్కోలు చెప్పారు.

కచ్ సమస్యపై తీర్మానం
చర్చకు రాజ్యసభాధ్యక్షునిచే అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, మే 10—కచ్ ట్రిబ్యునల్ కేసులో ఢిల్లీ హైకోర్టులో ప్రభుత్వం దాఖలు చేసిన 'అఫిడవిట్'పై చర్చ జరిపాలనికోరుతూ శ్రీ రాజ నారాయణ (వి.సోషలిస్టు. పి. ప్రతిపాదించిన తీర్మానం నోటీసును రాజ్యసభ అధ్యక్షుడు శ్రీ వి. వి. గిరి నేడు ఆమోదించలేదు.

ఈ మేరకు తన కోక లేఖ వచ్చిందని శ్రీ రాజ నారాయణ సభకు తెలియజేశారు.

ఈ రూలింగ్‌పై చర్చ జరగాలని శ్రీ రాజ నారాయణ కోరగా, శ్రీ గిరి ఒప్పుకు గట్టిగా కోడుతూ, తాను అడుమలి ఇవ్వడానికి నిరాకరించానని, ఇంటర్‌లో ఈ వ్యవహారం ముగిసిందని అన్నారు. ఈ కేసును హైకోర్టు నిర్ణయించే దాక దానిని గురించి చర్చించరాదన్నారు.

రాజ్యాంగంలోని 170 అధికరణం కింద "నియంత్రణ అధికారాలు" వినియోగించబడినవని అనడం, కేవల మధ్య శ్రీ రాజ నారాయణ అన్నారు.

సభాధ్యక్షుడు శ్రీ గిరి ఈ వ్యాఖ్యానానికి అభ్యంతరం లేదన్నారు. తాను ప్రజాస్వామ్య బద్ధుడనని, పక్షపాత నియంతనుకానని శ్రీ గిరి అన్నారు. శ్రీ రాజ నారాయణ ఈ మాటలు ఉపసంహరించుకోవాలని శ్రీ అర్జున్ అరోరా ఇతర సభ్యులు కోరారు.

శ్రీ రాజ నారాయణ మాట్లాడుతూ ఈ నిర్ణయం నియంత్రణ పూరితంగా వున్నదని తాను అభ్యంతరం చెప్పాను కాని, సభాధ్యక్షుని నియంతనని కాని, పక్షపాతి అని కాని అనలేదని, తనమాటలు అధ్యక్షునికి బాధ కలిగిస్తే తాను విచారిస్తున్నానని ఆయన అన్నారు.

పిలానీ టెలివిజన్‌లు
లోపభూయిష్టంగా వున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, మే 10 : పిలానీ యింజనీరింగ్ డిపార్టుమెంట్‌లో తయారైన టెలివిజన్ సెట్‌లలో లోపాలున్నట్లు ఆకాశవాణివారు కనుగొన్నారు.

ఆకాశవాణి యింజనీరింగుశాఖవారు పరిశోధించగా వారికి 10, 11 దాకా ప్రధాన లోపాలు యీ పిలానీ టెలివిజన్ సెట్‌లలో కనిపించాయి. వీటిలో దిగుమతి అయిన సెట్‌లలోకన్నా, 'బాస్మ్' పద్ధతిలో సాంద్రత తక్కువగా వున్నది. ఈ లోపాలను పిలానీ పరిశోధనాలయానికి అందచేశారు. నివేదికలను యితర తత్సంబంధమైన శాఖలకు పంపడం కూడా జరిగింది. ఈ పిలానీసంస్థ టెలివిజన్ తయారీలో దిగుమతిసెట్‌ల ప్రమాణాన్ని అందుకున్నాయని చెప్పనమోదటనే ప్రభుత్వం తయారీకి లైసెన్సు మంజూరు చేసింది.

1965 లో దీనికి విదేశీమారకద్రవ్యం 1.95 లక్షల రూపాలు యివ్వబడింది. కాని పిలానీసెట్‌కు ఒకటే "బ్యాండ్". దేశవ్యాప్తంగా దీనిని ఉపయోగించలేదు.

రెండు ప్రయోగ సంస్థలు తయారీ హక్కులను పొందివున్నాయి.

ఆసియా భద్రతపై రాజీ ఉండదు
వియత్నాం శాంతిచర్చలపై జాన్సన్ ప్రకటన
నేడే పారిస్‌లో ప్రాథమిక చర్చలు ప్రారంభం

వాషింగ్టన్, మే 9: ఉత్తర వియత్నాంతో ఈ వారంలో జరిగే సంభాషణల్లో 'ఆసియా దేశాల భద్రతవిషయంలో తాము రాజీపడబోమని అధ్యక్షుడు జాన్సన్ నిన్న రాత్రి ఉద్ఘాటించారు.

తాయ్‌లాండ్ ప్రధాని థీన్నోమార్షల్ ఛానోమిట్రప్రాచార్న్ గౌరవార్థం వైట్ హౌస్‌లో యిచ్చిన విందులో ప్రసంగిస్తూ, తాము తమ స్నేహదేశాలు మరియు ఆసియా ఆదిపత్యానికి చేతకట్టిన కవచాన్ని కాపాడడంలో తాయ్‌లాండ్ పటిష్టంగా నిలబడ్డదని ఆయన పేర్కొన్నారు.

ఆసియా ప్రజలు తమకు తోచిన రీతిన తమ భవితవ్యాన్ని రూపొందించేందుకు పూనుకుంటు చేసినందుకు తాయ్‌లాండ్‌ను ప్రశంసిస్తూ, అమెరికా తన వాగ్దానాలను నెట్టుడలగా అమలు పరచడానికి కారణాలున్నవని అధ్యక్షుడు జాన్సన్ చెప్పారు. వియత్నాంపారు గౌరవప్రదంగా పరిష్కృతం కావాలని మాత్రమే తాము కోరుతున్నామనీ, అంతకు తక్కువైన పరిష్కారాన్ని ఆమోదించబోమని ఆయన స్పష్టం చేశారు.

సద్భావంతో అమెరికా సంప్రదింపులు జరుపుతుందని, అయితే తన వాగ్దానాలను ఎన్నటికీ వదులుకొనదని ఆయన ప్రకటించారు.

తాయ్‌లాండ్ ప్రధాని సమాధానమిస్తూ యుద్ధరంగంలో విజయం పొందలేక పోయిన ఉత్తర వియత్నాం సమావేశంలో విజయం పొందనివ్వరాదన్నారు. 'పటిష్టమైన అర్థవంతమైన శాంతి' కోసం అమెరికా చేస్తున్న కృషిని తమ ప్రజలు బలపరుస్తున్నారన్నారు.

సానోయ్ ప్రధాని ప్రతినిధి పారిస్ రాక

వియత్నాం శాంతిచర్చల్లో పాల్గొనే ఉత్తరవియత్నాం ప్రధాని ప్రతినిధి శ్రీ జువాన్‌తూయా నేడు మాస్కోనుంచి ప్రత్యేక విమానంలో పారిస్ వచ్చారు.

ఆయన మాస్కోలో సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీకోసిగిన్‌తో సంభాషించారు. ఈ సంభాషణలు స్నేహపూర్వకంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు.

ఆయన పారిస్‌కు వెళ్ళేముందు నిన్న సుధ్యాన్ మాస్కో వచ్చారు. పెకింగ్‌లో ఆయన ఒక చైనా రాయబారిని కలుసుకున్నారని అభిజ్ఞ వర్గాలు చెప్పారు.

తమ ఆయనకు పారిస్ సమావేశాలకు ఉత్తర వియత్నాం ప్రధాని ఆదేశాలు సూచనలు యిచ్చారు. స్వాతంత్ర్యసమరంలో పాల్గొన్న రాయబారి శ్రీ వాలెన్‌సాంగ్, మైనా పనిలో వ్యవహరిస్తారు. ఈ రూ—పారీ మొదలైనవారు వున్నారు.

వియత్నామా ఎమోలు తమ సాంప్రదాయిక్షమైన దుస్తులు ధరించి ఆయనకు స్వాగతం పలికారు.

సమావేశం ఉదయం తరువాత శ్రీ అనియా హార్మాన్, ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబింగ్, అతిదూర యుద్ధ పర్యటనలు జరుపుతూన్న సమయంలోనే పై అమెరికన్ ప్రతినిధులతో చర్చకు తమ ప్రతినిధివర్గం పారిస్ వచ్చిందని ఆయన తెలిపారు.

నిజమార్గంలో చురుకైనవి అనుకోవడానికి అమెరికా లక్ష్యాలని సైనికులు సంపాదించని నిదుల్యాం ప్రజల క్షేమ నిశ్చయంలో పోరాడడం వల్ల, అమెరికా యుద్ధ విధానానికి కలిగే నష్టాలకు నానాటికీ పెరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు.

వియత్నాం యుద్ధం పై హనోయ్ ప్రతినిధులతో చర్చల్లో, 'శాంతియుత పరిష్కారానికి పూర్వగతి సాధించే వీలు 'కలదన్న ఆశాభావాన్ని ప్రకటిస్తూ, అమెరికా దూతలు శ్రీ అవెరిల్ హారిమన్, శ్రీ సైరస్ ఆర్.వాన్స్ నేడు వాషింగ్టన్‌నుంచి పారిస్ బయలుదేరారు.

చిత్తశుద్ధి, ఆశాభావం, సౌహార్దంతో అమెరికన్ ప్రతినిధి వర్గం పారిస్ చేరుతున్నదని, ఎటువంటి పక్షం కూడా ఒకరోగే ప్రవర్తిస్తే శాంతియుత పరిష్కారం దొరకదని పూర్వగతి సాధించవచ్చునని శ్రీ హారిమన్ అన్నారు.

—:o:—

వివాహం

విజయవాడ, మే 9: శ్రీ ముమ్మనేని వెంకట్రామయ్య ద్వితీయ కుమార్తె చి: సౌ: విజయలక్ష్మి శ్రీ చెన్నంశెట్టి సుబ్బారావు నాయుడు జ్యేష్ఠ కుమారుడు చి: నాగమల్లి భార్గవరావు స్థానిక అంధ్రఫిలిలంచర్ భవనంలో వైభవంగా వివాహం జరిగింది.

శాసన సభ్యుడు శ్రీ మరుపల్లిచిట్టి, పట్టణ వాణిజ్య పరిశ్రమల మండలి అధ్యక్షులు శ్రీ సద్దిపుల్లయ్య సుబ్బారావు, పుర ప్రముఖులు శ్రీయుతులు గుడివాడ పేరయ్య, మల్లెం ప్రకాసమూర్తి, కుంచేరు సత్యనారాయణ ప్రభృతులు వివాహానికివచ్చి, వధూవరులను ఆశీర్వదించారు.

మార్కాపురం, మే 7 : ఒంగోలు పోస్టల్ మాజీఉపశ్రేణి, సాలంగపట్టణ ఉద్యోగులచర్యను సానుభూతి సూచకంగా ఈరోజు 3,4 శ్రేణుల పోస్టల్ ఉద్యోగులు నేటిదినం నుండి పనిచేశారు.

ఎక్ సరిహద్దులో రష్యా సేనలు
పోలెండ్ భూభాగంలో సంచలనం: వార్సాలో దౌత్య వేత్తలపై ఆంక్షలు

వార్సా, మే 9: పశ్చిమ జర్మనీ సరిహద్దు పట్టణం ఫ్రాంకోనియాలో సోవియట్ సైనికులు సంచలనం సృష్టించారని ఒక వార్త వార్సాలో వ్యాప్తమైంది. ఈ సంఘటన పశ్చిమ జర్మనీ—చెక్ సరిహద్దులో జరిగిందని అక్కడి పత్రికలు పేర్కొన్నాయి.

పోలెండ్ భూభాగంలో సోవియట్ సైనికులు సంచలనం సృష్టించారని వార్సా వర్గాలు పేర్కొన్నాయి. ఇదిలావుండగా పశ్చిమ జర్మనీ—చెక్ సరిహద్దులో సో

నెల్లూరులో ఎ.సి. కాంస్య విగ్రహం

ప్రతిష్ఠించడానికి ప్రముఖుల సన్నాహం

నెల్లూరు, మే 4: నెల్లూరు పట్టణంలో శ్రీనివాసులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి గారి కాంస్యవిగ్రహం ప్రతిష్ఠించే విషయమై ఏర్పాట్లు జరపడం కోసం శ్రీ కొత్త శేషారెడ్డి అధ్యక్షతన మాజీ మంత్రులు, వివిధ పార్టీ ప్రముఖులు నిన్న సాయంకాలం వి. ఆర్. హైస్కూలు హాలులో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ లక్ష్మీనరసారెడ్డి తమ ప్రసంగంలో శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నెల్లూరు పట్టణానికి చేసిన సేవను పురస్కరించుకొని, ఆయన జ్ఞాపకం శాశ్వతం చేయడానికి నెల్లూరులో స్టేడియం ఏర్పాటుచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, దానికి కావలసిన డబ్బులో కొంత వసూలయిందని అన్నారు.

విశ్వనిధాయంలో శ్రీ ఎ. సి. పేర స్కాలర్‌షిప్పులు, బహుమతులు పెట్టాలని కూడా ఆలోచనలున్నాయని ఆయన అన్నారు.

అన్నిటికన్నా ముందు శ్రీ ఎ. సి. కాంస్య విగ్రహం స్థాపించాలని ఆయన సూచించారు.

శ్రీయుతులు సుందరరావారి, అన్నపాత మాధవరావు, ఏనుగు పద్మనాభిరామరెడ్డి, ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం, ఎస్. ఎన్. కృష్ణమూర్తి, దశరథరామరెడ్డి (వెంకటాచలం సమితి అధ్యక్షుడు), ఎం. శ్రీనివాసులురెడ్డి, జనార్దనరెడ్డి, తిరపతిరెడ్డి మున్నగువారు ప్రసంగించారు.

కాంస్యవిగ్రహ స్థాపనకు సంబంధించిన వ్యవహారం నిర్వహించడానికి సంఘాన్ని నియమించడం, డబ్బు వసూలు చేయడం, శ్రీ బిట్రా శేషారెడ్డికి సర్వాధికారాలిస్తూ ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

విశాఖపట్నము, మే 7: స్థానిక సంస్థల నుంచి యం. ఎల్. సి. గా ఈ జిల్లాలో పోటీ చేసేందుకు శ్రీయుతులు ఇలకుర్తి సత్యనారాయణమూర్తిగారిని కాంగ్రెస్‌వారు నియమించారు. (స్వ. వి.)

కేరళ ఫ్రంట్ పటిష్టంగా లేదు

మితవాద కమ్యూనిస్టు కార్యకర్తలు

ప్రకటన: మార్క్సిస్టుల చర్యపై విమర్శ

త్రివేంద్రం, మే 10: అవారం కేటాయింపు సమస్యపై కేంద్ర ప్రభుత్వం జరుపవలసిన ఆందోళన గురించి ఆలోచించడానికి కమ్యూనిస్టు పార్టీ అఖిలభారత కమ్యూనిస్టు పార్టీకి తెలియజేయలేదనీ, ఆందోళన సమస్య గురించి యునైటెడ్ ఫ్రంట్ సమన్వయ సంఘంలో చర్చించలేదనీ కేరళ మితవాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. కుమరన్ డెప్యుటీ విలేఖరులకు తెలియజెశారు.

కేరళయునైటెడ్ ఫ్రంట్ సమైక్యంగా లేనేలేదని ఆయన పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పురపాలక సంఘ ఎన్నికలలో అనేక ప్రాంతాలలో యునైటెడ్ ఫ్రంట్‌తో ఏకకలు ఏర్పడినట్లు కూడ శ్రీ కుమరన్ అన్నారు. యునైటెడ్ ఫ్రంట్ సమన్వయ సంఘం కూడ సరిగా పనిచేయటం లేదని కూడ ఆయన పేర్కొన్నారు.

యునైటెడ్ ఫ్రంట్‌లోని ఒక పార్టీ ఏకపక్ష ఆందోళన చేయాలన్న ఏకపక్ష నిర్ణయం చేసినట్లయితే మిగిలిన పార్టీలు దానిని అనుసరించవలసిన అవసరంలేదు. ఇటువంటి అంశాలను సమన్వయ సంఘం ఎదటపెట్టి, ప్రతిపక్షము దానిపై తన అభిప్రాయాన్ని తెలుపటానికి అవకాశం యివాలి. ఆ విధంగా జరిగే పోరాటమే ఎప్పుడు జయప్రదం కాగలదు. ఆ విధంగానే యునైటెడ్ ఫ్రంట్‌ను బలపర్చటానికి వీలు కలుగుతుంది. అని ఆయన వివరించారు.

కేంద్రంపై ఆందోళన జరుపటానికి ముందు యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలు అమలు జరుపాలని తమ పార్టీ భావిస్తున్నదని కూడ మితవాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి స్పష్టంచేశారు. కేంద్రంపై ఆందోళన జరుపటానికి ఫ్రంట్‌చేసిన తప్పులు సరిదిద్దారని పరిపాలన లోపాలని సరిదిద్దారని. ప్రజల అభిమానాన్ని చూరగొనాలంటే ఆయన అన్నారు.

ఆహార ధాన్యాల కేటాయింపులో నిష్పక్షపాతాలు చూపుతున్నారని రాష్ట్రంలో పలు ప్రాంతాలలో ఏర్పాటు మొదలైన పాటిస్తే కేంద్ర ప్రభుత్వంపై ఆందోళన చేయటానికి సిద్ధమని శ్రీ కుమరన్ విలేఖరులకు తెలియజెశారు.

పురపాలక సంఘాల ఎన్నికల ఫలితాలు అంతగా పట్టించు కోవలసిన విషయంకాదన్న మార్క్సిస్టుల అభిప్రాయంతో తాము ఏకీభవించటం లేదని కూడ ఆయన అన్నారు.

మార్క్సిస్టుపార్టీలో యిప్పుడు సక్సెస్ పరిస్థితిగలవారు హెచ్చుమంది పుట్టుకొస్తున్నట్లు కనబడుతున్నదని అని ఆయన వ్యాఖ్యానించారు.

యునైటెడ్ ఫ్రంట్ సమన్వయ సంఘం సరిగా పనిచేయటం లేదని శ్రీ కుమరన్ విమర్శిస్తూ అది పటిష్టంగా లేదనీ, యిప్పటికీ ఆ సంఘం సమావేశంజరిపి రెండు నెలలు అయిందని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడుకున్నప్పటికీ పాత్య విషయమై ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని మార్క్సిస్టు మంత్రి ఇంపిచిబావాకు సంబంధంవున్నట్లు ప్రాథమిక దర్యాప్తు తేలినట్లయితే ఆయన రాజీనామా చేయాలని తమపార్టీ పట్టుబట్టగలదని శ్రీ కుమరన్ డెప్యూటీకి, యు. ఎస్. ఎ. వార్తా సంస్థ తెలుపుతున్నది.

ఒక ప్రశ్నకు అయన సమాధానం చెబుతూ మంత్రికి యీ హత్యలో సంబంధంవున్నట్లు తాము ఆలోచించటం లేదనీ, అయితే అటువంటి పదంతులు వున్నమాట యదార్థమనీ అన్నారు.

—:o:—

కచ్ సత్యాగ్రహులపై బాష్పవాయువు ప్రయోగం

అహమ్మదాబాద్, మే 9: నేడు భావనగర్ జైలులోని గదులనుంచి 73 మంది "కచ్ సత్యాగ్రహులు" బయటకు తీసుకునివచ్చే ప్రయత్నంలో పోలీసులు అయిదు బాష్పవాయు గోళాలు ప్రయోగించారని నేటిరాత్రి ఇక్కడకు అందిన అధికారవార్తవల్ల తెలుస్తున్నది.

సత్యాగ్రహులు తమ "బారక్స్" నుంచి బయటకు రావడానికి వ్యతిరేకించారని, తమ శిక్షాకాలం పూర్తిఅయిన తర్వాత స్వస్థలాలకు వెళ్లడానికి "రైల్వే పాస్‌లు" ఖర్చాంన్న తమ కోర్కె ఆమోదింపబడేవరకు బయటకు రామని వారు తలుపులు బిగించుకుని కూర్చున్నారని ఆ వార్త తెలిపింది.

సత్యాగ్రహులను బయటకు రప్పించడానికి జిల్లామేజిస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంట్ విఫలులైనారని ఆ వార్త తెలియజేసింది. తర్వాత సత్యాగ్రహులు పాత్రలు, ఇతర వస్తువులు విసరడం ప్రారంభించడంతో పరిస్థితి అదుపుతో సెల్చేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. అప్పుడు సత్యాగ్రహులు బయటకువచ్చి ప్రశాంతంగా జైలువిడిచి వెళ్లిపోయారు.

4 జిల్లాలలో అగ్నిప్రమాదాలు: ముగ్గురి మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 10: కృష్ణా, ఖమ్మం, కడప గుంటూరు జిల్లాలలో జరిగిన అగ్ని ప్రమాదాలలో ముగ్గురు మరణించారు. పంటలు, యిళ్లు పోటెసు స్థావర కార్యాలయానికి అందిన వార్తల వలన తెలుస్తున్నది.

నందిగామ తాలూకా కృష్ణాజిల్లాలోని ముదిరి పల్లిలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 64 సంవత్సరాల వయస్సు గల స్త్రీ మరణించింది. 40 ఇళ్లు దగ్ధమైపోయాయి. ఒక లక్ష రూపాయల ఆస్తి నష్టమైనట్లు తెలుస్తున్నది.

అదే రోజున ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. ఒక లక్ష రూపాయల ఆస్తి నష్టమైంది.

మే ఎనిమిదవ తేదీన కడప జిల్లాలోని నందలూరిపల్లెలో జరిగిన అగ్ని ప్రమాదంలో 90 పూరిళ్ళు తగులబడి పోయాయి. లక్ష్మీకాంతం, నాగు, రామిపాయాయి. సుబ్బరాయుడు అనే బాలుడు సజీవ దహనం అయినట్లు తెలుస్తున్నది.

మే 7 వ తేదీన గుంటూరు జిల్లాలోని మానికిపాలెంలో సంభవించిన అగ్నిప్రమాదంలో ఒక సంవత్సరం వయస్సుగల బాలుడు ఒక బర్రె చనిపోయినట్లు తెలుస్తున్నది.

—:o:—

వివాహం

హైదరాబాద్, మే 10: మాజీమంత్రి శ్రీ మందుముల నరసింగరావు కుమారుడు చిరంజీవి గోపాలకృష్ణారావుకు, శ్రీ టి. సి. శర్మకుమార్తె సౌ. సా. శారదాదేవికి ఇవాళ శంకరమఠంలో వైభవంగా వివాహం జరిగింది. వివాహానికి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్‌మోహన్‌రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రులు, పురప్రముఖులు పలువురు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

మూడేండ్లలో విదేశాలనుంచి గోధుమ దిగుమతికి స్వస్తి

కేంద్రఆహారశాఖసహాయమంత్రి షిండేవెల్లడి

న్యూఢిల్లీ, మే 9: దేశంలో పెరుగుతున్న గోధుమల సమస్యలు అగ్రశాయి మూడేండ్ల కాలంలో దేశంలో ఉత్పత్తి అయిన గోధుమలు మరి కొనుగోలుచేసి, సేకరించి తయారు చేసిన రుచిగల పిండిమరలను అనుమతి ఇచ్చే ప్రతిపాదన కేంద్రప్రభుత్వం పరిశీలనలో కలదని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు తెలియజేశారు.

శ్రీ షిండే ఇప్పుడు రోలర్ పిండిమిల్లుల యజమానుల సమాఖ్య వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, మరికొందరు, మూడేండ్లలో విదేశాలనుంచి గోధుమలు ఎగుమతి అయి చేయకపోతేనేమరలదేనివలకు చేరుకొనవచ్చునన్నారు. ఆ కారణంగా దేశంలోని పిండిమరలు, స్వదేశీ గోధుమలు కొనుగోలుచేసి, వాటిని సరిపట్టిచేయుట అనుమతించడం మాంచ నీయమా అన్నవిషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

రాష్ట్రప్రభుత్వాలు కేటాయించినమేరకు దిగుమతి చేసుకొనబడిన గోధుమలతోపాటు, దేశంలో తయారైన మరుతుధాన్యాలు పరిపట్టించడానికి కేంద్రం తగ్గరకే ఈ మిల్లులకు అనుమతి ఇచ్చింది.

చోళ్ళు, మొక్కజొన్నవంటి మరుతధాన్యాల ఉత్పత్తి పెరుగుదలప్రోత్సాహ పిల్లర్లు తమ కార్యకలాపాల నిర్వహణ విస్తరణకువిస్తృత అవకాశం పుండాలన్నారు.

చిదంబరం సంఘం నిర్దేశించిన ప్రమాణాలపై మిల్లుల ఉత్పత్తి శక్తిని పునర్నిర్ణయించాలన్న మిల్లర్ల కోర్కెను గురించి ఆయన ప్రస్తావిస్తూ, దేశంలో ఉత్పత్తి అయిన గోధుమలు, ఇతర ధాన్యాలు కొనుగోలుకు, మరపట్టిందానికి మిల్లులకు అనుమతి ఇచ్చినమాదిరి, వారి ఉత్పత్తిశక్తి పునర్నిర్ణయం సమస్యకు కూడా ప్రాధాన్యత లభిస్తుందన్నారు.

ఆహార, వ్యవసాయమంత్రిత్వశాఖ కూడా చిదంబరం సంఘం నిర్దేశించిన ప్రమాణాల ప్రాతిపదికపై ఈ సమస్యను పరిశీలిస్తున్నదని, త్వరలో నిర్ణయం తీసుకోనబడగలదని కూడా ఆయన తెలిపారు.

పెద్దాపురంలో దేశోద్ధారకుని జయంతి

పెద్దాపురం, మే 10: పెద్దాపురం సమితి ఆధ్వర్యాన విజయ బ్యూటోరియమ్ హాలులో ఇటీవల జరిగిన దేశోద్ధారకుని తదుపరుల్యత్సవ సభకు శ్రీ గుత్తా నాగేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ, ఆంధ్రుల అభ్యున్నతికి నిత్యం పాటుపడి, ఎందరో జీవితాలకు వెలుగుచూపి, విశేషమైన సంస్కరణ, భాషాసేవ గావించిన బహుప్రముఖ స్వాతంత్ర్యశాల శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు అని ఉద్ఘాటించారు. ప్రిన్సిపాల్ శ్రీ పోళ్ళల రాధాకృష్ణ, స్వాగతం పలికారు. శ్రీ మల్యాల బలరామయ్య సభాప్రారంభం గావిస్తూ పంతులుగారి బాత్యత్సవమును కొనియాడుచు విద్యదాత అని ప్రశంసించారు.

శ్రీ వేదుల సూర్యనారాయణశాస్త్రి, విజ్ఞాన సమితి వ్యవస్థాపకులు శ్రీ పోలాడ సత్యనారాయణమూర్తి, సుప్రసిద్ధ కవులు శ్రీ గోళ్ల భాస్కరరావు కూట్లాడుతూ, శ్రీ పంతులుగారి జీవిత ఆదర్శములు పారి భావితరాలు వారికి ఆదర్శములు కావాలని కోరుచు జోహార్లు అర్పించారు. చందన రామ మోహనరావు వందనసమర్పణ చేశారు.

—:o:—

దక్షిణాదిలో జొన్న మిల్లుల అవస్థ

ప్రధానికి తమిళనాడు మిల్లు యజమానుల సంఘం విజ్ఞప్తి

మధురై, మే 9: దక్షిణ భారతంలో ఉత్పత్తి ఖర్చులు వికటీతంగా పెరుగుటవలన నిల్వలు పేరుకొని పోవటం వలన 30 మిల్లులు త్వరలో మూసివేయబడినవనీ, ఇంకా అనేక మిల్లులు మూసివేయబడే స్థితిలో వున్నదనీ తమిళనాడు మిల్లు యజమానుల సంఘం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఇవాళ తంతిద్వారా తెలియచేశారు.

ప్రధానమంత్రి తక్షణము జోక్యం చేసుకోవాలి, అని ఆ తంతిద్వారా విజ్ఞప్తి చేశారు.

ఎత్తైన సుంకం నుంచి, అమ్మకంపన్ను, విద్యుత్‌పన్ను, సర్‌చార్జీలనుంచి విముక్తికాని పక్షంలో జవుళి పరిశ్రమ మనజాలదని సైతం సంఘంవారు ప్రధానికి తెలియ జేశారు.

కంట్రోలువున్న మురక, మధ్యరకంలో క్రింది రకం వస్త్రాలపై పూర్తిగా ఎక్సయిజు సుంకం ఎత్తివేస్తేగాని పరిశ్రమ ప్రస్తుత సంక్షోభం నుంచి బయట పడలేదని సంఘంవారు పేర్కొన్నారు.

తంతి సకల్పను ఉపప్రధానికి, మద్రాసు ముఖ్యమంత్రికి, పరిశ్రమల మంత్రికీ కూడా పంపించారు.

—:o:—

మద్రాసు, మే 9: స్థానిక బంగారం మార్కెట్టులో నేడు పెండి 10 గ్రాముల ధర 6 రూపాయలకు పెరిగింది. తిలో ధర 596 రూపాయలకు పెరిగింది.

శుభవార్త

నెల్లూరువల్లూరులో.టి.సి.సి. సెకండరీస్కూలు వారి పూర్వ విద్యార్థులు నడిపే టీజర్‌గార్డెన్ టీదుకాణం, లంచ్‌హోమ్ మెయిన్ బస్‌స్ట్రాండు కాలనీ. కమ్యూనిటీలు దరఖాస్తు చేయండి. కాంట్రాక్టర్ & కంప్రాంటెంబు.

దాబా అమ్మకపరిశోధనాకేంద్రము

శ్రీ శ్రీంధ్ర విద్యుదుత్పత్తి రాష్ట్రపు ఆటోమేటిక్ టెలిఫోన్లు నిలయిక ఇంజనీర్ల అధ్యక్షుని తరఫున, ఎలక్ట్రిక్ అండ్ స్టోర్సు డివిజన్ మ్యూ అందరికీ తెలియజేయునది.

ఏ ఎల్ సి/సి/సి ఎ పి / 1026 గదుపు తేది :— 15—7—1968.

ఇందుకు దమ్యమైన్న ప్రదేశము మాడ రోడ్ ఎక్స్‌టెంజర్ డిజైను, ఫ్రాబ్రికేషను ఇన్‌స్టాలేషన్, కాస్ట్‌లో మరియు నిర్వహణ మరియు కరాణా. పరిమాణము: 2 సంవత్సరములు కాలపరిమితి రు. 8.5 లక్షలు.

రు. 15/—ఆ కలుపుల కొందరుకూడా పంపుచున్న, 50 పైసలు పిలువ గల సాధారణ పరిశుభ్రపు లక్షలు ఆఫీసర్ (పి), ఆంధ్ర అండ్ మెయిన్ పర్చేజింగ్ పర్చేజ్ లోన్, హైదరాబాదు—1 వారికి పంపిన తరువాత మరుసటి అన్ని పని రోజులలోగా ఉ. 10 నుండి మ. 3 గంటలలోగా పంపబడును. పెండ్లు పై వివరిస్తూ గడువుతేదీ మ. 3 గంటలవరకు స్వీకరించి అదే రోజు సా. 4 గంటలకు తెలియజేయు. ఏ కారణము తెలుపకయే ఏ దరఖాస్తు దారి దేన్ అర్హతను పూర్తిగా లేక పాక్షికముగా అంగీకరించుటకు లేక నిరాకరించుటకు హక్కు రిజర్వు చేసుకొనబడినది.

davp. 645(42)/68

Dr. T. Kanakaraju
F.R.C.S. (E) F.A.C.S., M.L.C.
member Syndicate, (A.U)
&
Member Medical Council of India.
solicits GRADUATES First or High VOTE for his Re-election as
M. L. C.
from
GODAVARY DISTRICTS.

సూపర్ మ్యాగ్నెట్

అపరాలు, ప్రత్యేక పనులు 29 సంవత్సరాలుగా అనుభవంగల తెలుగువారు నిస్సిట్యూడ్ (లండన్) బిరుదు గలిగిన డా. (బిరాసి) DHS DEH (లండ్) డిప్లమా జర్మనీ, స్విట్జర్లాండ్ DDR గారికి రోయారు తేరాబడిన పాటవులు, వారి అమ్మబడినాలు. వివరాలకు: హోమియో హోమియో ఇన్‌స్టిట్యూట్, 834, లంబాబెట్టి పేట, గుంటూరు—1

ట్రేయినింగ్

నెలకు రు. 120 నుండి రు. 220 చొప్పున కలిగి చెక్ పోస్ట్ ఆపరేటర్లుగను, చెక్ గేట్ కీపర్లుగను నిర్వహించుటకు, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను P. U. C., H.S.C., S.S.L.C & Matric Passed or Failled (Boys & Girls) కు శిక్షణ ఇవ్వబడును. రు. 1 ఎం. ఎ. పంపిన ప్రాస్పెక్టస్ & ఇన్‌స్ట్రక్షన్ పారం లక్ష్మీనరసింహం బ్రదర్స్. Principal, B.T & T.T. College. 1/12, Brodipet, Guntur-2 (Regd. by Govt.)

స్పెషల్ ఫారెస్టు డివిజన్, చంద్రపూరు డిపోలోని కలప వేలము అమ్మకము నోటీసు

ఈ క్రింద తెలుపబడిన డిపోలో ప్రోగుపెట్టబడియున్న కలపను, ఒడపల్లి డిపోలో అట్టవారిగా బహిరంగ వేలముతో, 1968 మేనెల 27 మరియు 28 తేదీలలో ప్రతి దినము మధ్యాహ్నము 11 గంటలనుండి విక్రయింపబడునని యీ ప్రకటనద్వారా అందరి యెరుక నిమిత్తమై తెలియజేయడమైనది.

క్రమ సం.	వివరములు	డిపో పేరు	సుమారు పరిమాణం		వేలం తేది
1.	డిపో లాట్లు—రేకు గుండ్రని మొద్దులు	అదపల్లి	60,000 ఘ.అ.		
2.	డిపో లాట్లు—మేలు జాతి ఇంజలి	-do-	2,0000 ఘ.అ.		1968 మే 27మరియు 28 తేదీలు
3.	నంబ. తెరకు బీట్లు మార్కండ రేంజి	C/నెం. 17 ...	5670	21838 నెంబర్లు	
		C/నెం. 9 ...	9129		
		8 ...	7039		
	మాట్ రేంజీలు				

కావలసిన యితర వివరములు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసర్, స్పెషల్ ఫారెస్ట్ డివిజన్, చంద్రపూరు వారి ఆఫీసునుండి పని దినములందు పని వేళలలో పొందవచ్చును.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 2/DL/NLR 1968 of 7-5-1968

ఈ క్రింద తెలిపిన పనికి రేటు వద్దతిన నిర్ణీత ఫారములో సీలువేసిన టెండర్లు 25—5—68 తేది: మ: 3—00 గంటల వరకు స్వీకరించెదరు.

వ.నెం.	పని వివరము	సుమారు పనివిలువ	దెల్లించవలసిన ధరావతు	పూర్తిచేయ వలసినకాలము
1.	మనుబోలు—తలమంచి మధ్య రెండవరైలు మార్గ నిర్మాణము నార్త్—ఈస్ట్‌రైలు—నెల్లూరు వద్ద నిర్వహించదలచినయార్డు పేర్పాట్లు: (1) 125' × 40' గూడ్సుషెడ్డు నిర్మాణము (2) 400' పొడవు, పట్టాలెవల్‌కు 3'—6" ఎత్తుగల గూడ్సు ప్లాట్‌ఫారం నిర్మించుట.	రు. 71,000—00	రు. 1,775—00	5 నెలలు

టెండరు ఫారము ఖరీదు .....ఒక్కొక్కటి రు: 10/—(పదిరూపాయలు మాత్రము)

టెండరు ఫారములు జారికిఅఖరు తేది .....23—5—1968 మ: 3 గం. వరకు

ధరావతుసొమ్ము దెల్లించుటకు అఖరు తేది.....24—5—1968 మ: 12—00 గం. వరకు

టెండర్లు స్వీకరించు తేది, సమయము .....25—5—1968 మ: 3—00 గం వరకు

టెండర్లు తెరువబడు తేది, సమయము ....25—5—1968 మ: 3—30 గంటలు

మనికై ధరావత్తుసొమ్మును చీఫ్‌క్యాషియర్, దక్షిణ మధ్యరైల్వే, సికింద్రాబాద్‌వారికి లేక డివిజనల్ పే మాస్టర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారికి పై తెలిపిన గడువు తేదీన మ: 12—00 గంటలలోగా దెల్లించి, పొందిన రశీదును టెండరు ఫారమునకు జత పర్చి పంపవలెను. ధరావత్తుసొమ్ము దెల్లించినట్లు దాఖలాలేదు జతపర్చక పంపిన టెండర్లు (అప్‌సెట్ డిపాజిట్లు పేర్కొనుటలోలేక) నిరాకరించెదరు.

2. ఇతర రైల్వేల పద్దు చేసిన అప్‌సెట్ ధరావతు సొమ్ము పరిగణనకు తెలుపరు. అప్‌సెట్ ధరావతుసొమ్ము సాకల్యము పొందదలచిన టెండర్లు ఈ రైల్వేకు, నిర్ణీత అప్‌సెట్ ధరావతుసొమ్ము వేరుగా దెల్లించవలెను.

3. టెండరుతోపాటు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, సాల్వెన్సి సర్టిఫికేట్, పూర్వపు అనుభవము తెలిపే యోగ్యతా పత్రము అక్షక జతపర్చి పంపవలెను. లోగడ పంపియున్నట్లయితే ఏ సందర్భములో పంపినది, ఆ పని వివరములు తెలియపర్చవలెను. సంస్థలైనట్లయితే పార్ట్‌నర్‌షిప్‌డీడు, పవర్‌ఆఫ్ అటార్నీకూడా దాఖలు పర్చవలెను.

4. ఇతర వివరములు టెండరు ఫారములో కలవు. టెండరు ఫారము ఖరీదుకుగాను రు: 10/—లను డివిజనల్ పే మాస్టర్ దక్షిణ మధ్యరైల్వే, విజయవాడ లేక డ. మ. రైల్వే మీరు ఏ స్టేషను మాస్టరుతైనను దెల్లించి (అడిగి యివ్వరు) పొరు యిచ్చిన రశీదును డివిజనల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, దక్షిణ మధ్యరైల్వే విజయవాడవారి కార్యాలయములో పై తెలిపిన తేదీన మ: 3 గంటలలోగా దాఖలు పర్చి ఫారములు పొందవలెను. (వీటిని యితరులకు మార్చరాదు.) టెండరు ఫారములు ఖరీదు క్రింది ఏ విధమైన దెల్లింపులు డివిజనల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, విజయవాడవారు సరాసరి తీసుకొనరు.

డివిజనల్ ఇంజనీర్,
కన్‌స్ట్రక్షన్ / విజయవాడ.

స్థానిక సంస్థలనుండి కౌన్సిల్‌కు కాంగ్రెసుఅభ్యర్థులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, 10: రాష్ట్ర శాసన మండలికి జరిగే ద్వైవార్షిక ఎన్నికలలో స్థానిక సంస్థల నుండి పోటీ చేయుటానికి కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లను ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏకగ్రీవంగా ఖరారు చేసింది.

శాసన మండలికి ద్వైవార్షిక ఎన్నికలు జూన్‌లో జరుగుతాయి. కాంగ్రెస్ అభ్యర్థులుగా యీ క్రింది అభ్యర్థులు పోటీ చేస్తారు.

లక్షిరాబాద్: ముఖ్తార్ షా, కరీంనగర్: ఎం.సి. కేశవరెడ్డి, వరంగల్: శ్రీమతి కనకరత్నమ్మ, నిజామాబాద్: పి. లింబారెడ్డి, నల్గొండ: సి. హెచ్. కేశవరావు.

వైజాగ్: (ద్విసభ్య నియోజక వర్గం) ఎస్. వి. గంగరాజు, ఐ. సత్యనారాయణ, శ్రీకాకుళం: (ద్విసభ్యనియోజక వర్గం) పి. రామమూర్తి, టి. వి. అప్పలనాయుడు.

కాంగ్రెస్ అభ్యర్థులలో శ్రీ ఎం. సి. కేశవరెడ్డి, సి. హెచ్. శంకరరావు శ్రీ ఎస్. వి. గంగరాజు, శ్రీ టి. వి. అప్పలనాయుడు శ్రీమతి కనకరత్నమ్మ ప్రస్తుతం శాసన మండలి సభ్యులుగా వున్నారు.

హైదరాబాద్, మే 10: దక్షిణ మధ్య రైల్వేతో రాగిక సంబంధించిన దొంగతనాలను తగ్గించడానికి దీపం పరికరాలలో రాగికి బదులుగా అల్యూమినియం నిరివిగా వాడుతున్నారు.

పి.సి.సి. సభ్యత్వానికి ఎన్నిక

ఒంగోలు స్థానానికి మే19 లోగా నామినేషన్లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 10: ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికోద్యోగి శ్రీ రొండానారపరెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా యివ్వడం వల్ల ఏర్పడిన ఖాళీని భర్తీచేయడానికి ఒంగోలు పట్టణ స్థానానికి అభ్యర్థి పత్రాలు స్వీకరణకు ఆఖరుతేది మే 19గా నిర్ణయించబడింది.

ఈ అభ్యర్థి పత్రాలు మే 19వ తేది ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గుంటూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికోద్యోగి స్వీకరిస్తారు. ఉపసంహరణలకు ఆఖరు తేది మే 20. పోటీ వుంటే ఎన్నిక జరిగే రోజు మే 27— మే 28 న పరిశీలన ప్రకటన ఒకసారి తుంటిని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయం జారీ చేసిన ఒక ప్రకటన తెలుపుతోంది.

వివాహం

విజయవాడ, మే 9—శ్రీ అబ్బూరి సోభనాచలం కుమారుడు శ్రీ రాజేంద్రప్రసాద్‌కు ప్రజారోగ్యశాఖ స్థానీయ అసిస్టెంటు డైరెక్టరు, గుంటూరు శ్రీ ఎన్. జేయ్య కుమార్తె చి. సౌ. ఇందిరకు ఈ రోజు రాత్రి 9—59 గంటలకు సూర్యారావుపేటలోని మాటుసారి స్కూలులో వైభవంగా వివాహం జరిగింది. నలుగురు బంధువులు, స్నేహితులు, పురప్రముఖులు ఈ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

* * *

హైదరాబాద్, మే 4: హైదరాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎం. భోజరెడ్డి కుమారుడు శ్రీ ఎం. రామిరెడ్డికి శ్రీ టి. వెంకటరెడ్డి కుమార్తె చి: సౌ: శ్యామలకు యిచ్చి అంధ్రయువతి మండలిలో వివాహం చేశారు.

శ్రీ బొజ్జిరెడ్డి అతిథులకు స్వాగతి సత్కారాలు జరిపారు.

—:o:—

సభలు-సమావేశాలు

11వ తేది సాయంత్రం 5—30 గంటలకు విజయవాడ హనుమాన్ పేటలోని లోకల్ బ్రాంచి లైబ్రరీలో గ్రంథాలయంలో శ్రీ పోడాలి లక్ష్మీనారాయణ రచించిన 'భారతీయ సంస్కృతి' 365వ గ్రంథానికి ఆవిష్కరణోత్సవం జరుగనున్నది. మాంటిసోరిస్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి పి. కోటేశ్వరమ్మ ఆవిష్కరణ చేస్తారు. పి. సి. కే. స్వర్ణ అధికారి శ్రీ అక్కిరాజు రామేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు.

* * *

ఆర్మాలంధ్ర బస్సు కమాటీవారి ఆధ్వర్యాన 12వ తేది సాయంత్రం 5—30 గంటలకు పరిశుభ్రపుటంలో హార్బరు రైల్వే బస్టిట్యూటులో 2612వ సంవత్సర జన్మదినోత్సవ సభ జరుగుతుంది. సభ్యులు సమక్షం జరిగే శ్రీ కె. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహిస్తారు.

ఆకేడిదలలో కృతిసమర్పణ

ఆకేడు, మే 8: శ్రీ ఆకేడి సీతారామ అనే శ్రీ పర్వతనేని అనినారాయణ చౌదరి ప్రాణప్రతిష్ఠ శ్రీ సంగమేశ్వర శతకాన్ని ఈ నెల 15 వ తేదీ సంగమేశ్వరుడికి సమర్పించడం జరుగుతుంది. శ్రీ పెమ్మన్న జడ్జి శ్రీ కె. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహిస్తారు.

గ్రామీణ రోడ్లకైనాల్గవ ప్రణాళికలో 265 కోట్లు

కేంద్ర పరిశీలకసంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, మే 10— నాల్గవ ప్రణాళిక కాలంలో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లనలభివృద్ధికై 265 కోట్ల రూపాయలు కేటాయించాలని కేంద్ర రవాణా నవుకాయాన మంత్రిత్వ శాఖ నియమించిన ఒక సంఘం సూచించింది.

రోడ్లు లభివృద్ధి విభాగం మాజీ డైరెక్టర్ జనరల్ శ్రీ హెచ్. పి. సిన్హాతో ఏర్పాటు చేయబడిన నిపుణుల సంఘం తమ నివేదికను నేడు సమర్పించింది. దాదాపు 20 సంవత్సరాలలో 564000 గ్రామాలకు అనుసరపైన 400000 పైళ్ళు రోడ్లు నిర్మించవలసి వున్నదని దీనికై 1430 కోట్ల రూపాయలు ఖర్చు కానుందనీ ఆ సంఘం తమ నివేదికలో పేర్కొన్నది.

1961 నుండి 1981 వరకు గల 20 సంవత్సరాల కాలంలో గ్రామీణ ప్రాంతాలలో 225000 పైళ్ళరోడ్డు, 180000 పైళ్ళ జిల్లారోడ్డు, నిర్మించాల్సి వస్తుందని ఇందులకు గ్రామీణ ప్రాంతంలో 10 శాతం, జిల్లా రోడ్లలో 20 శాతం మాత్రమే సాధించగలిగారు. ఇందుకుంటుపడి పురోగతికి కారణం నిధుల లేకపోవటం, రోడ్లుంటే సర్వవాహన పట్టి తుప

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. వైశాఖ శు. చతుర్దశి 1968 మే 3 11 శనివారం
శని: చతుర్దశి: రా. 10.22, తెల్లవారు. 8.7
స్వాతి: తె 5.17, వర్జ్యం: మ. 1.3
మొదలు 2.23 వరకు.

1968 సం. మే 12 ఆదివారం
అది: పూర్ణిమ: సా. 6.37 వరకు:
రా. 2.16, వర్జ్యం: మ. 10.11 మొదలు 11.35 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన వనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మప్రథముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ కీలకనామ సం. వైశాఖ శు. చతుర్దశి
శనివారం

వియత్నాంపై మంతనాలు

—:o:—

వియత్నాం విషయంలో అమెరికా వైఖరి ఏమిటో అధ్యక్షులు శ్రీ జాన్సన్ స్పష్టం చేశారు. ఈ సమస్యనుగురించి ఉత్తర వియత్నాంతో మంతనాలలో ఆసియా దేశాలకు ఏ విధమైనటువంటి నష్టము కలుగకుండా అమెరికా చూస్తుందని ఆయన హామీ ఇచ్చారు. వియత్నాంలో అమెరికా ఏమిచేస్తే ఆసియా దేశాలకు నష్టం వాటిల్లుతుంది అన్నది ఈ మాటల మూలంగా కొంత తెలిసేలా చెయ్యవలసిన విషయం అవుతున్నది.

వియత్నాంలో యుద్ధాన్ని ఒక వియత్నాం యుద్ధంగా వియత్నాం ప్రజలకూ, వియత్నాంకూ, పరిమితంచేసిచూస్తే ఈ విషయం అవగతంకాదు. వియత్నాం యుద్ధంలో ప్రపంచ కమ్యూనిజం వేస్తున్న ఎత్తులు కూడా ఇమిడి ఉన్నాయి. ఆ ఎత్తులో ప్రపంచం అంతటా కమ్యూనిజం విస్తరించడం అనే పద్ధతి కూడా కూడుకొనిఉన్నది గనుక, వియత్నాం యుద్ధంలో దక్షిణ వియత్నాంను ఉత్తర వియత్నాం కమ్యూనిస్టుల నుండి రక్షించడం అన్న విషయం ఒక్కటే గాక, కమ్యూనిజంవ్యాప్తిని అరికట్టడం అన్న లక్ష్యం కూడా ఇమిడి ఉంది. వియత్నాంలో కమ్యూనిస్టులు పెట్టుకున్న లక్ష్యంగనుక నెరవేరితే, అప్పుడు ఆసియాలోని రాజ్యాలకు దాదాపు ముప్పు వాటిల్లుతుంది. ఈ కమ్యూనిజం ముప్పును చూచి, భయపడుతున్న రాజ్యాలు ఆసియాలో చాలా ఉన్నాయి. అందువల్లనే అధ్యక్షుడు శ్రీ జాన్సన్ తమ ఒక ప్రసంగంలో ఉత్తరవియత్నాంతో సంతనాల మూలంగా ఆసియా రాజ్యాలకు ఏరకమైన నష్టము వాటిల్లకుండా చూడగలమని హామీ ఇవ్వడం జరిగింది.

ఉత్తరవియత్నాంఅధ్యక్షుడు డా. హోచిమిన్ చెప్పినట్లు చెప్పబడుతున్న మాటలను బట్టి చూస్తే, వియత్నాంనుంచి అమెరికాను గెంటడమో, ఉత్తర, దక్షిణ వియత్నాంలను ఏకం చేయడమో అమలుపర్చడం అయినట్లుగా కనిపిస్తుంది. ఉత్తరవియత్నాంకమ్యూనిస్టు నాయకులు ఈ వ్యవహారాన్ని గురించి చెబుతున్న మాటలలోకూడా ఇదే అర్థం విద్యమానం అవుతున్నది.

ముంబయి ఉత్తర వియత్నాంపై బాంబింగ్ పూర్తిగా ఆగిపోయేందుకు కృషి చేస్తానని అంబాసిడర్ చెప్పినట్లు తెలుస్తున్నది. ఈ నాయకులు పూర్వంనుంచీ విధిస్తూ వస్తున్న షరతులను కూడా వల్లిస్తున్నారు. ఈ షరతులలోఅమెరికా సైన్యాలు తొలగడము, దక్షిణ వియత్నాం తటస్థీకరణము, ఎన్.ఎల్.ఎఫ్. కార్యక్రమాల ప్రకారం దక్షిణ వియత్నాం వ్యవహారంనరిష్కారము మొదలైనవి ఉన్నాయి. మాటబిగుపుకు ఈ రకమైన షరతులు పెట్టవచ్చుగాని, ఇవన్నీ పరిస్థితులకు ఈ షరతులకు ఎంతమాత్రము సంబంధం లేదు. ఇట్లా పరిస్థితులతో సంబంధం లేని ఆలోచనలు కమ్యూనిస్టులు ఇచ్చుట ఒక్కచోటనే చేశారని, చేస్తున్నారని అనుకోరాదు. ఆసియాలో కొరియాయుద్ధం అప్పుడు, ఐరోపాలో జర్మనీ సమస్య తీవ్రంగా ఉండి ఉన్నప్పుడుకూడా కమ్యూనిస్టు ఆలోచనలు దాదాపు ఇదే పద్ధతిలో సాగాయికాని పరిస్థితులలోఆఆలోచనలు లగించిఉన్న విగాక ఆత్మనిష్ఠమైనఇష్టాలయోక్త వ్యాప్తి విశేషాలు మాత్రమే అయినందువల్ల అది పనిచెయ్యలేదు. రష్యా, పశ్చిమ జర్మనీని గుర్తించవలసి వచ్చింది. దక్షిణ కొరియా స్వతంత్ర రాజ్యంగా, రిపబ్లిక్‌గా, ఆసియా రాజ్యంలో ఒకటిగా ఏర్పడి వుంది. అమెరికా సైన్యాలు అక్కడ జర్మనీ నుంచిగాని, ఇక్కడ కొరియా నుంచిగాని వైదొలగ లేదు.

ఈ విషయాలు ఉత్తర వియత్నాంవారికి, రష్యా మొదలైన కమ్యూనిస్టురాజ్యాలకు తెలియనవిఎవ్వరూఅనరు. కానిమంతనాలలో గట్టితనం కోసం బేరం కోసం ఇటువంటి అడ్డు షరతులు పెట్టడం వారికి పరిపాటి అయిపోయింది. యుద్ధంవల్ల నెగ్గని షరతులు మంతనాలలో నెగ్గగలవని వారు మాత్రం ఎట్లా అనుకొంటారు? అందువల్ల సాధ్యమైనంతవరకు పొందగల్గిన లాభాన్ని పొందడం ఇచ్చుట పద్ధతి అయిఉంటుంది. ఇందుకు కూడా యదార్థ పరిస్థితులను గుర్తించి, వ్యవహరించవలసిన అవసరం ఉంది.

పైగా కమ్యూనిస్టు రాజ్యాలలోనే వియత్నాం మంతనాలను గురించి, వేరు వేరు అభిప్రాయాలు ఉన్నాయి. చైనా పద్ధతి ఒకటి; రష్యా పద్ధతి ఒకటి. కాని ప్రచార పద్ధతులలో ఆట్టే తేడా కనిపించదు. ఇది కూడా ఒక ఉపాయ విశేషంఏమో? ఏమైనా వియత్నాంలో యుద్ధం ఆగేట్లు, శాంతి నెలకొనేట్లు చూడవలసిన బాధ్యత అమెరికా, రష్యాలమీద ఎంతఉన్నదో ఉత్తర వియత్నాం మీద కూడా అంతగా ఉన్నది. చైనా వ్యాప్తిని అరికట్టడంఅన్న విషయం దగ్గర అమెరికా, రష్యాల ఆలోచన ఒక్కటిగా ఉండటం అన్న ఒక్క విశేషం చేత ఈవ్యవహారంముందు ఎన్ని అవాంతరాలను ఎదుర్కొన్నా, చివరకు శ్రీ జాన్సన్ అంటున్నట్లు గౌరవప్రదంగా సరిపడ్డారం కాగల పద్ధతి కుదిరి రావచ్చు. ఇది అంతా గూడా ఉత్తర వియత్నాం అసలు పరిస్థితులను గమనించి, తన బాధ్యతను గుర్తించి వ్యవహరించడంలగడం మీద ఆధారపడి ఉంది.

సింహావలోకనం:

ప్రభుత్వరంగం సమస్యలు

ప్రభుత్వరంగం ఇప్పుడు విస్తృతవ్యవహారం పోయింది. ఢిల్లీలోని రాజకీయ నాయకత్వానికి ఈ రంగాన్ని గూర్చి పట్టించుకొనే వ్యవధి కన్పించడం లేదు. ఎట్లానిలబడ్డము అన్న రాజకీయమైన అవగాహనలోనే ఆ నాయకత్వం కొట్టుకుపోతున్నది. ఇందుకు ఫలితంగా కష్టాలు పెరిగి పోతున్నాయి. ఇందుకు హిందూస్థాన్ స్టీల్ ఒక ఉదాహరణం. ఈసమస్య అంతరం అయిన ఆర్థిక సంవత్సరం ఈ సంస్థకు 40 కోట్ల రూపాయలనష్టం వచ్చింది.

ఇంతో కొద్ది లోఅల్లో జాతీయ అభివృద్ధి మండలి సమావేశం కాబోతున్నది. అప్పుడు వారు చర్చించవలసిన విషయంలో ఇది చాలా ముఖ్యమైనది కావలసి వుంది. ముందుముందు ప్రణాళికాపద్ధతి అభివృద్ధిలో ప్రభుత్వరంగం స్థానం, ప్రైవేటు రంగస్థానం ఏమిటి? ఈప్రశ్న వచ్చినప్పుడు రాష్ట్రాలు—కాంగ్రెస్ రాష్ట్రాలను వదిలి పెట్టవలసిన అవసరం లేదు—అందుకు సంబంధించి ఏమాత్రం ఉత్పాదిస్తాన్ని— ప్రదర్శించకపోతే, అందులో ఆత్మత్యం పడవలసిన అవసరం లేదు. ప్రభుత్వరంగం దాదాపు విఫలం అయిన పరిస్థితిలో అందుకు సంబంధించిన అసలు సమస్యలు అడుగున పడిపోవచ్చు.

ప్రభుత్వరంగం పట్ల ప్రతికూలమైన వైఖరులు "సెంపు వహిస్తే, అప్పుడు కొన్ని విచిత్రమైన రాజకీయ పరిణామాలు ప్రక్కవాటువేఅయినా సంభవిస్తాయి. ప్రభుత్వరంగం పట్టని కాంగ్రెస్ ఆసలేదు. అచ్చట చేతులు కడుగుకొనడం కాంగ్రెస్‌కు సాధ్యమైన విషయంకాదు. పురికి చారలు పోవన్న ఉపమానాన్ని ఇచ్చుట చెప్పవచ్చు. ఇందుమూలంగా కాంగ్రెస్‌కు, దేశంలో జనభావానికి మధ్య అంతరం ఏర్పడుతుంది. ప్రభుత్వరంగాన్ని అట్టిపెట్టుకొని కాంగ్రెస్ కూర్చున్నప్పుడు, ఆ ప్రభుత్వరంగం అంటే ప్రజలలో మోజు వదిలి పోతున్నప్పుడు ఏర్పడే పరిస్థితి ఇది. ఆ పరిస్థితిలో కాంగ్రెస్ అన్నాకూడా ప్రజలలో మోజు ఇంకా ఎక్కువసత్తగ్గి, కాంగ్రెస్‌ప్రాబల్యం ఇంకా ఎక్కువగా తగ్గిపోతుంది. ఇటువంటి పరిస్థితి అంటూ ఒకటి ఏర్పడవచ్చునన్న బాధపట్టినవాళ్లు కాంగ్రెస్‌లో అట్టేమంది కన్పించరు. ప్రస్తుతం కాంగ్రెస్‌లోనాయకులు ముఠాలు కట్టడంలోను ముఠాలు మార్చడంలోను నిమగ్నులై వున్నారు.

అయితే ఇచ్చుట తప్పునంతా కాంగ్రెస్ మీద పెట్టడం గూడా భావ్యంకాదు. ప్రభుత్వరంగం నిర్వహణలోని అల్పమైన దోషాలను, లోటుపాట్లను ఉపయోగించుకొని రాజకీయ ప్రయోజనాలను సాధించడానికి ప్రతిపక్షాలు గూడా అతివాద పక్షాలలో నీవో నానా తంటాలూ పడుతున్నాయి. ఇందుమూలంగా ప్రజలు ఏది అడిపో, ఏది పట్టో తెలియరాని స్థితిలో పడిపోతున్నారు. పెద్ద పెద్ద సమస్యలను గూర్చి పట్టించుకునే పద్ధతే ఇక్కడ లేదు. ఆ సమస్యలవంక చూచేవారు కూడా లేరు. అల్పవిషయాలను గురించి వ్యవస్థల పరిశీలన ప్రారంభం అయ్యే వేళకు, ఈ ప్రభుత్వరంగం సంస్థలను నిర్వహించేవారికి వున్నఉత్సాహ శక్తిగూడా అంతరించిపోతోంది.

శ్రీ దిలీప్ ముఖర్జీ

వారి విద్యుక్త ధర్మాలను వారు నిర్వహించడం పోయి, పార్లమెంటు చేసే పరీక్షలకోసం భద్రమైన "డిఫెన్సు" అను దిర్మించుకొనడంలో అధికారికంగా నిమగ్నులై పోతున్నారు. శాఖల స్థాయిలో తేలిపోవలసిన విషయాలు లేక ఆ సంస్థల జనరల్ మేనేజర్లు చూచుకుంటే సరిపోయే విషయాలు బోర్డుస్థాయిసంస్థల మంత్రిత్వ స్థాయిదాకా పోతూ బహువిధమైన అనిర్ణయక స్థితిని తెచ్చిపెడుతూ ధైర్యంలో పనిచేయడం అంటే, భయాన్ని పుట్టించేస్తున్నవి.

ఈ పరిస్థితిలో పార్లమెంటుకు, ప్రభుత్వరంగం సంస్థలకు మధ్య సంబంధాలు పట్టి అసంతృప్తికరంగా తయారైపోతున్నాయి. వాటిని గురించి ఏదన్నా విషయం వచ్చినప్పుడు, ఆ విషయం మాకు సంబంధించిందికాదు, ఆ సంస్థల యజమానులకు సంక్రమింప చేయబడిన అధికారాలలోనిది అనిచెప్పి, ఆ విషయాన్ని గురించి ఏమిచెప్పడానికి నిరాకరించ గల ధైర్యం గల మంత్రులు ఆట్టేమంది కన్పించరు. ఇందుమూలంగా ప్రభుత్వ రంగం సంస్థలయొక్క స్వయం పాలనాధికారం అవధులు అయిపోతుంది. ప్రభుత్వ రంగం సంస్థలకు కంపెనీల పద్ధతి యాజమాన్య పద్ధతిని సమపాళ్లుచేసి పుంచడమే అర్థరహితం అయిపోతున్నది. గుండె ధైర్యం అంతగాలేని యజమానులు ఈ సంస్థల్లోవుంటే, వారు రమ దారి తప్పి, పార్లమెంటు సభ్యులతో స్నేహితులుకోసము, మిత్రులకోసము అన్వేషణ ఆరంభించడం అనే ఇంకో వివరీతానికి గూడా సంభవించే పద్ధతి ఏర్పాటు అవుతోంది.

ఒక సందర్భంలో ఒక ప్రభుత్వరంగం సంస్థ చైర్మన్ తన కుటుంబాన్నిఅంతా వెంట నెట్టుకొని, ఒక ముఖ్యుడైన ఎం. పి.ని పట్టుకొనడానికి ఏక తిరుగుడు తిరిగిన ఉదంతం వుంది. ఉద్యోగాలు, ప్రమోషన్లు, ట్రాన్స్ ఫర్లు—వీటిలో పార్లమెంటు సభ్యులలో ఆసక్తి అధికం అవుతోంది. వీటిలో కొందరు సరాసరి సంస్థ యజమానులవద్దకే పోతున్నారు. మరికొందరు మంత్రులద్వారా తమ అభిలాషలు వినిపేస్తున్నారు. చూచుకుంటున్నారు. ఈవిధంగా పార్లమెంటు మధ్య, ప్రభుత్వ రంగం సంస్థల మధ్య సంబంధాలు ఒకవిధమైన విశ్లేషణ చెందుతున్నాయి.

ప్రభుత్వోద్యోగులను పేరుపెట్టి సభలో వ్యక్తిగతంగా ఆక్షేపించినప్పుడు చూస్తూ పూరుకొనే దురదృష్టకరమయిన అలవాటులో పార్లమెంటు పడిపోతోంది. పీ దెబ్బలన్నా ఉద్యోగో, లేక కంట్రాక్టర్ అందజేసే సమాచారాన్ని, పట్టుకొని, అది నిజమో, కాదోతెలుసుకోకుండా గూడా సభలో సమయం చిక్కినప్పుడు ప్రశ్నలు వేసే పార్లమెంటుసభ్యులు వున్నారు. (ఇట్టివారు బహుళంగా లేకపోవడం అదృష్టం.) శాసకమైన నిర్ణాయకం సంగీ రక్షణ అంటూ లేకుండావుంది. అయితే తనకు బాధ్యులైన ఉద్యోగస్థులను సమర్థించడంలో మంత్రులు కొంచెం వాతుర్యం చూపించవచ్చు.

* * *

విధానాలకు సంబంధించి విశదమైన నిర్ణయాలు చేయడం ఆంటూ జరక్కపోతూ వున్నందువల్ల, పరిస్థితులు ఒకదారి తెన్నులేకుండా పోతూవుండటం ఎట్లా జరుగుతున్నదో ఉదహరిత్తే సహితంగా ప్రదర్శించవచ్చు ఒక విషయం అంటూ వచ్చినప్పుడు ఎట్లా నడవాలో నిర్దేశించే సారధ్యమార్గాలు లేకపోవడం వల్ల, మంత్రులు తమ పూహాపోహాలనుబట్టి నడుచుకోవలసి వస్తున్నది. కొత్త మనిషి వేసినప్పుడల్లా అతను అచ్చట జరుగుతున్న పని ఒక పద్ధతిలో పెట్టగలరు: కాని శం హెచ్. ఇ. పి. లో పారిశ్రామిక సంబంధాలు యూనియన్ తగాదాలతో, పోటీలతో జటిలం అయి పోయి వున్నాయి. బీహార్ రాజకీయాలు, ముఖ్యమంత్రుల పాడులు ఈ తగాదాల అడుగున వున్నాయి. ఈ కారణంచేత శ్రీ మాలవీయాను తెచ్చి అచ్చట ఇరికించడం చేత ఆ కష్టాలు తొలగడం సంగతి అట్లా వుంచి. ఎక్కువ కాగల పరిస్థితి అచ్చట వుంది. రాజకీయాలలో సాగనులు తెలియడం ఒకటేనా, పంకోతకమైన ఎరుక ఇంకొకటి అన్నది అందరికీ తెలిసిన విషయమే.

పారిశ్రామిక సంబంధాల దగ్గర ప్రభుత్వం కొంత ఆగి ఆలోచన చేయవలసిన అవసరాన్ని వస్తున్నది. ప్రభుత్వరంగం పరిశ్రమలలో ఇందుకు సంబంధించిన సమస్యలు అధికంగా తలఎత్తుతూ వున్నాయి. ప్రైవేట్‌రంగం పరిశ్రమలలో కన్నా అధికంగా వుంటున్నాయి. ఇది ఇట్లా ఎందుకు జరుగుతున్నది అని ప్రభుత్వం ఆలోచించవలసి వుంది. భోపాల్ కర్మాగారంలో 1962 లో ఉత్పత్తి ప్రారంభం అయింది. అప్పటినుంచీ అందులో మొత్తం సమ్మెలు ఒకసారికానే వున్నాయి. లాక్ ఔట్‌లు కొనసాగుతూ వస్తున్నాయి. ఇందుమూలంగా అచ్చట వాటిల్లిన నష్టం 6 కోట్ల రూపాయలు దాకా వుంటుందంటున్నారు. హెచ్. ఎస్. ఎస్.లో ఒక్క సంవత్సరంలో—1967—68 వచ్చిన నష్టం 7 కోట్ల రూపాయల దాకా వున్నదంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం కార్మిక సంఘాలు వేరుగా వుండటం అని చెప్పబడుతున్నది. ఈ అనేక కార్మిక సంఘాలు సమన్య ఒక్క ప్రభుత్వరంగానికే పరిమితం అయివున్న విషయం కాదు. ప్రైవేట్‌రంగంవారు అటువంటి స్థితిని బాగా సంభాళించుకోగలుగుతున్నారు. అందుకు కారణం ఏమై వుంటుంది? అచ్చటి యాజమాన్యం రాజకీయులైన ఒత్తిడులకు పెద్దగా గురి కాకపోవడం అన్నది ఒక్క ప్రధాన విషయం అయి వుండవచ్చు.

ప్రభుత్వరంగం పరిశ్రమలలో పెద్దపెద్ద వివాదాలు ఏర్పడినప్పుడు తుదిపరిష్కారం చేసే అధికారం మంత్రిగారి చేతుల్లో వుంటుంది. ఆయన ఆ పరిశ్రమ యోగక్షేమాలు, సంగతేగాక, రాజకీయాలలో తన భవిష్యత్తు సంగతి కూడా చూచుకోవలసి వుంటుంది. ఈ రెండు రకాల ప్రయోజనాలకు మధ్య వున్న విప్రతిపత్తి కొన్ని సందర్భాలలో మరిచిపోవలసిన స్థితి గూడా వుంటుంది. రాష్ట్రప్రభుత్వాలకు గనుక, యీ తగాదాలలో ఏమాత్రం సంబంధం వున్నా ఆ క్లిష్ట స్థితి సంభవం అవుతూ వుంటుంది. ఆ రాష్ట్ర ప్రభుత్వానికి, అచ్చట కార్మిక సంఘానికి సంబంధం వున్నప్పుడు ఏర్పడే పరిస్థితి ఇది. ఇటు ఈ పరిస్థితి వున్నప్పుడు ఆ తగాదాల గురించి మాస్తున్న మంత్రి ఆ రాష్ట్ర ప్రభుత్వంలో తగాదా తెచ్చుకోడానికి దిగుతుంది. ఏదో కొంతంగా పోవడమే మంచి దనుకుంటారు.

ప్రభుత్వరంగంలో ఈ రకమైన సమస్యలు ఇప్పుడు కొత్తగా పుట్టినవికావు. చాలాకాలంగా వుంటూనే వున్నాయి. ఇప్పుడు వానికి అంతకు దాని స్థితి గూడా ఒకటి ఏర్పడుతోంది. ఇందుకు కారణం శీఘ్రపరిష్కారత్వంలో నిర్లక్ష్యత స్థితి లేకపోవడమేనని చెప్పవలసి వుంటుంది. హెచ్. ఎస్. ఎస్. కు ఒక చైర్మన్‌ను నిర్ణయించడం అన్న అతి అల్పమైన విషయాన్ని తేల్చుకోడానికి ఆరు నెలలు పట్టింది. తగిన మనిషి దొరక్క ఇట్లా జరగిందంటారా? అది ఏమీకాదు. శ్రీమతి గాంధీ, ఆమె సీనియర్ సహచరులకు నడుమ ఎవరిని నియోగించాలి అనే విషయం దగ్గర ఒక్క పళాన అంగీకారం కుదరలేదు. అందుకు పట్టింది.

ప్రస్తుతం వున్న రాజకీయ చక్రవ్యూహంలోనే ఈ నిర్ణయం జాప్య స్థితి నిబిడమైనవుంది. అందువల్ల ఇచ్చుట పనులు సరిగ్గా జరగాలంటే, ఆ నిర్ణయం చేసే పద్ధతిని రాజకీయపు గోడాలోంచి సాధ్యమైనంతవరకు దూరంగా వుంచడానికి ప్రయత్నం జరగవలసి వుంది. ఇప్పుడు కేంద్రప్రభుత్వం వారు ప్రభుత్వరంగం వ్యవహారాన్ని గురించి పరిపాలనా సంస్కరణ కమిషన్‌వారు చేసి వున్న సిఫారసులను గురించి ఆలోచన చేస్తూ వున్నారు. ఈ రంగంలో తమ ప్రమేయాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించుకునే పద్ధతి ఏదో దాన్ని గురించి వీరు ఆలోచన చేయడం మంచిది. అది వారికి క్షేమం. ఇప్పుడు తామే చేయవలసిన్నూ వున్న నిర్ణయాల బాధ్యతను పాలించే యంత్రాంగాలను రూపొందించడం గురించి వీరు ఆలోచించవలసి వుంటుంది. సీనియర్ పదవుల విషయమై నిర్ణయాలు మొదలైన రామాటాన్నంతా నిర్వహించేందుకుగాను ప్రత్యేకం పరిణతమైన ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం ఎట్లా వుంటుంది? ఈ సందర్భంలో ఆలోచించవచ్చు.

రాజకీయ స్థాయిలో కేంద్రప్రభుత్వం నిర్ణయాలు చేయవలసిన బాధ్యత ఎంత మేరకు తగ్గితే, ప్రస్తుతం సందిగ్ధతకు గురి అవుతూ వస్తున్న పద్ధతి అంతగా తగ్గిపోతుంది. ప్రభుత్వరంగాన్ని ఉద్ధరించదానికిగాను అదుపరించదగిన సమన్వయ పద్ధతులలో ఇది ఒక మంచి పద్ధతి అనిపిస్తుంది.

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

చెకోస్లొవాకియా మాస్కో అధీనం కాగల ప్రమాదం

పశ్చిమ రాజ్యకూటం వర్గాల ఆందోళన

బ్రసెల్స్, మే 9 : తూర్పు యూరోపియన్ నాయకులు మాస్కోలో సమావేశం కావడం, 1956 లో హంగరీని స్వాధీనం చేసుకున్నవిధంగానే, ఇప్పుడు చెకోస్లొవాకియాను సోవియట్ యూనియన్ ఆక్రమించుకునే పరిస్థితికి దారితీయవచ్చునని పశ్చిమ రాజ్యాలకూటాల అధికారులు భయపడుతున్నారు.

అయితే సోవియట్ సైనికదళాల తరలింపునకు సంబంధించిన వార్తలేవీ తమకు అందలేదని ఉత్తర అట్లాంటిక్ సైనిక కూటం ప్రధాన కార్యాలయవర్గాలవారు పేర్కొన్నారు.

పోలెండుకు రష్యా సైన్యం తరలింపును గురించి తనకేమీ తెలియదని అమెరికా రక్షణ మంత్రి క్లార్క్ క్లిఫర్డ్ పారిస్‌లో చెప్పారు. శుక్రవారంనాడు జరిగే నాటో రక్షణమంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు వాషింగ్టన్ నుంచి పారిస్‌వచ్చిన అమెరికా రక్షణమంత్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పై విషయాన్ని గురించి తనకేమీ తెలియదన్నారు.

తూర్పుజర్మనీ తరపున వాల్టర్ ఉల్‌బ్రిచ్, హంగరీతరపున జానోస్ కాడర్, బల్గేరియా తరపున టోడర్ జివ్‌కోవ్, పోలెండ్ తరపున స్టీఫన్‌స్లాగోవుల్కా మాస్కోలో నేడు అధినాయక సమావేశం జరపడంపట్ల నాటో ప్రధాన కార్యాలయంవారు ఆందోళన చెందుతున్నట్లు విశ్వసనీయవర్గాలద్వారాతెలియవచ్చింది.

అయితే యుగోస్లావియా, రుమేనియా, చెకోస్లొవాకియా నాయకులు మాత్రం ఈ సమావేశంలో పాల్గొనలేదు.

చెకోస్లొవాకియాలో విస్తృత స్వాతంత్ర్యం కోసం జరుగుతున్న ప్రచారంవల్ల, ఇటువంటి పరిణామం సంభవమని కొంతకాలంగా తాము అనుమానిస్తున్నట్లు ఈ వర్గాలవారు చెప్పారు. చెకోస్లొవాకియన్లను అదుపులోకి తెచ్చేందుకు సోవియట్ దళాలు ఇప్పటికే పంపబడినట్లు తాము అనుమానిస్తున్నామని వారన్నారు.

నిన్న సోవియట్ దళాలు చెకోస్లొవాకియా సరిహద్దు సమీపంలోని క్రాకోకు దక్షిణంగా కనిపించినవని, ఈ సైన్యాలు తూర్పునుంచి పశ్చిమదిశగా పయనించడం సైనిక అధికారులు గమనించారని అభిజ్ఞవర్గాలవారన్నారు. క్రాకోకు నైఋతిదిశగా 28 మైళ్లదూరంలో వున్న ఆండ్రిచ్ పట్టణం సమీపంలో రష్యన్ దళాలు కానవచ్చినట్లు మరొక ప్రత్యక్షసాక్షి కథనంవల్ల తెలుస్తున్నది.

పది రష్యన్ టాంకులు ఉత్తర పోలెండ్‌లో పెద్ద జాతీయరహదారిని అధిగమించి చెకోస్లొవాకియా సరిహద్దుకు అభిముఖంగా నైఋతి దిశగా పయనించడం తాను చూసినట్లు పశ్చిమదేశ ప్రయాణికుడొకరు చెప్పారు. ఈ ప్రాంతంలో సైనిక శిబిరాలు కలవు.

వార్సా ఒప్పందంక్రింద పోలెండ్‌లో 30 వేల సోవియట్ సైన్యం విడిది చేసివున్నది. వీరిలో చాలమంది తూర్పుజర్మనీ సరిహద్దు సమీపంలో పశ్చిమంగా వున్నవి.

పోలెండ్‌లో సోవియట్ దళాం సంచలనం విషయంపై దర్యాప్తు జరపగా, అటువంటి వార్త ఏమీ రాలేదని చెకోస్లొవాకియా వార్తా సంస్థ సెటికా తెలియజేసింది.

మాస్కోలో సోవియట్ వార్తాసంస్థ పోలిష్—చెకోస్లొవాకియా సరిహద్దులో సోవియట్‌సేనల సంచలనాన్ని గురించిన వదంతులను ప్రస్తావించలేదుకాని, సరిహద్దులో సోవియట్—చెక్—పోలిష్ మైత్రి సమావేశం జరుగుతున్నట్టు మాత్రం టాస్ తెలిపింది. ఈ సమావేశం సరిహద్దు పట్టణమైన టెసిన్‌లో జరిగినట్టు తెలియజేసింది.

చెకోస్లొవాకియా అధ్యక్షుని ప్రకటన

ప్రాగ్, మే 10 : సోవియట్ యూనియన్‌తో తమమైత్రి సంబంధాలు, పొత్తు విచ్ఛిన్నం కావడానికి చెకోస్లొవాకియా ఎన్నటికీ అనుమతించబోదని చెకోస్లొవాకియా అధ్యక్షుడు లూడ్విక్ స్వాబోడా నిన్న పేర్కొన్నారు.

చెకోస్లొవాకియా స్వాతంత్ర్యానికి సమగ్రతకు వ్యతిరేకంగా ప్రతికార పథకాలు రూపొందిన నభిలషించే శక్తులు ప్రయత్నాలకు వ్యతిరేకంగా సోవియట్ యూనియన్‌తో తమమైత్రి దృఢంగా నిలవగలదని ఆయన అన్నారు.

మాస్కోతో పొత్తు చెకోస్లొవాకియా భద్రతకు హామీ ఇవ్వగలదని, దీని విచ్ఛిన్నానికి తాము ఎంతమాత్రం సమ్మతించమని ఆయన చెప్పారు.

—:o:—

హోచిమిన్ విజ్ఞప్తి

టోక్యో, మే 9: దక్షిణ వియత్నాంలో "అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా జరిగే పోరును" ఉధృతం చేయవలసిందని ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ వియత్ కాంగ్‌ను కోరినట్లు హనోయ్ రేడియో నేడు ప్రకటించింది.

దినఫలం

నూతన వ్యవహారాలకు: మే 11 శనివారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు. 12 ఆదివారం సాయంత్రం 6—35 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు. ప్రయాణాలకు: మే 11 శనివారం తిథి మంచిదికాదు. ఉదయం 8.7 వరకు నక్షత్రం మంచిదికాదు (కాలయోగం మంచిదికాదు) తరువాత సామాన్యం (సిద్ధయోగం మంచిది) 12 ఆదివారం సాయంత్రం 6—35 వరకు తిథి మంచిది. కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది కాదు (ఉత్పాతయోగం మంచిదికాదు) (వర్జ్యము, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదినఫలం: మే 11—ఈ సంవత్సరం భుజాలభ మిశ్రమంగా ఉంటుంది. కొన్ని పనులు సులువుగా నెరవేరినా, మరి కొన్నింటిలో శ్రమ కలుగుతుంది. వృత్తిలో శ్రమమీద అభివృద్ధిని సాధించగలరు. బాగా స్నేహములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వ్యాపారం భారీ ఎత్తున చేయడం వలన ఆర్థికంగా ఒత్తిడివస్తుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. అప్పుడప్పుడు స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. విద్యార్థులు కొంచెం శ్రమమీద కృతార్థులు కాగలరు.

11_5_1968 శనివారం

శక సం. 1890 వైశాఖ మాసం 20

మేషం

వృత్తి వ్యాపారాల్లో శ్రమ కలిగినా, దీనికి తగిన ప్రతిఫలం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. పూర్వాషాఢా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

ఇతరుల మీద ఆధారపడి చేసే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. ఆడంబరంకోసం వ్యయంబరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. రోహిణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషిరాణించనిలుచు. సంతానానికి శుభ్య సంతోషాలు లభిస్తాయి. ఆర్ద్ర నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కర్కాటకం

సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసివస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి. ఆశ్లేష నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు, లేకుండా నెరవేరుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. మఖ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కన్య

బాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఉత్తరా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

తుల

ఇదివరకు మీ కార్యక్రమాల్లో ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. విలాస వస్తువులు కొంటారు. స్వాతి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

అన్ని వ్యవహారాల్లోనూ అకస్మికంగా చికాకులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. దైవకార్యాలు నెరవేరుతాయి. జ్యేష్ఠా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు

ఇదివరకు అగిపోయిన వ్యవహారాలను ఇప్పుడు పూర్తి చేయగలరు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్ల

రాష్ట్ర వార్తలు

పునాదిపాడు పెదపారుపూడి రోడ్డు

జిల్లాపరిషత్ చే మంజూరు

బందరు, మే 8 : పునాదిపాడు నుంచి, కుందేరుమీదుగా పెదపారుపూడికి రోడ్డు వేయవలసి తయారు చేసిన రూ. 60500 అంచనాను ఇటీవల జరిగిన కృష్ణాజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆంగీకరించారు.

1968 మార్చిలో పూర్తియయిన విద్యా సంవత్సరంలో సెకండరీస్కూల్ పరీక్షలు తప్పిన సర్వసభ్య సమావేశంలో సమీక్షించారు.

అంతకుముందు జరిగిన స్థాయీసంఘం VII సమావేశంలో, 17 పంచాయతీసమితులలోని హరిజనవాడల్లో రూ. 2,50 లక్షల గ్రాంటు పంపిణీని ఆమోదించారు.

స్థాయీసంఘం—జి గుడివాడ పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ కమ్మూరి సత్యనారాయణరావును సర్వసభ్య సమావేశంలో కొలస్టేసేసుకున్నారు. మొదటి స్థాయీసంఘంలో కాసినసభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావును మూడవ స్థాయీసంఘంలో కాసిన సభ్యులు శ్రీ సోమరంగారావును, వాలుగవ స్థాయీసంఘంలో కాసిన సభ్యురాలు శ్రీమతి ఎం. కనకదుర్గమ్మను, ఏడవ స్థాయీసంఘంలో కైకలూరు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. వి. నరసింహారావును సభ్యులుగా చేసుకున్నారు.

పాపులచట్టం ఉల్లంఘన : బందరులో జరిమానాలు

బందరు, మే 4 : ఆంధ్రప్రదేశ్ షాపు అండ్ ఎస్టాబ్లిష్మెంట్సు చట్టం ఉల్లంఘించినందుకు అడిషనల్ జుడిషియల్ ఫస్ట్క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ సి. రామకృష్ణారెడ్డి జరిమానాలు విధించారు. లేబరు ఇన్స్పెక్టర్లు శ్రీ పి. పుట్యాంజయుడు, శ్రీ ఎం. సత్యనారాయణలు ప్రాసిక్యూషను నడిపారు.

జరిమానాలు విధించబడ్డ వర్తకులు పి హెచ్. వెంకటేశ్వరరావు, ఎస్. శ్రీరామమూర్తి, బి. అట్టయ్య, అబ్దుల్ గఫార్, ఎస్. నాగమల్లేశ్వరరావు, కాయన కృష్ణమూర్తి, తాటికొండ నారాయణమూర్తి, ఎం. శేషావతారం, టి. సత్యనారాయణ, వై. కేశవరావు, కె. వి. సంపత్‌కుమార్, ఎం. నాగేశ్వరరావు వీరికి విధించిన జరిమానాల మొత్తం రు. 105— లు

మహమ్మద్ హుస్సేన్, పి. పి. రామకృష్ణశాస్త్రి, డి. వి. సుబ్బారావు, కె. హనుమంతరావు, కె. శంకరయ్య విధించిన మొత్తం రు. 55— లు

రాజమండ్రి సమీపంలో అగ్నిప్రమాదం

రాజమండ్రి, మే 6 : రాజమండ్రి తూరు రాజేంద్రనగర్‌లో యీ మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించి, దాదాపు 100 పూరిళ్లు భస్మీకరులయినాయి. నగరంలో అగ్నిమాపక దళమేగాక ఆంధ్రప్రదేశ్ పేపరుమిల్లు అగ్నిమాపకదళములుకూడ కష్టించి పనిచేసి మంటలార్చారు. దాదాపు 250 కుటుంబాల వారు నిరాశ్రయులైనారు. దగ్గరలో నీటి వసతిలేదు. కాసినసభ్యుడు శ్రీ బత్తిన సుబ్బారావు వెంటనే అక్కడకుపోయి నిరాశ్రయుల సౌకర్యాల యేర్పాటుకు కృషిచేశారు. జ్యోతి ఇండస్ట్రీస్ యజమాని శ్రీ కె. సూర్యచంద్రరావు, శ్రీ గౌతమ్ జీవకారుణ్యసంఘంవారి సహాయముతో నిరాశ్రయులకు రాత్రికి భోజనవసతి యేర్పాటు చేశారు. స్వామి కారుణ్యానంద అగ్నిబాధితుల వద్దకు వెళ్లి సహాయ కార్యక్రమం నిర్వహించారు. (స్వ. వి)

తాడికొండ సమితిలో అధికోత్పత్తి కృషి

జిల్లా కలెక్టరు వివరణ

తాడికొండ, మే 4 : 1968—69లో ఖరీఫ్ పంట లక్ష టన్నులు పండించాలని అంచనా వేసి, దానికి రావలసిన ఎరువులు, అప్పులు, క్రిమికీటక సంహారక మందులు, వ్యవసాయపు పనిముట్లు వగైరాలు సరిగా సమకూర్చి చేయుటకు ప్రయత్నిస్తున్నామని నీటి సాగు క్రింద కాని భూములకు వేరుగా 14 స్కీములను 3 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టాలని అలోచిస్తున్నామని వై బుంటపురం పంపింగ్ స్కీము ప్రథమ దశ పూర్తి అవుతున్నదని, జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం తాడికొండ సమితి సర్వసభ్య సమావేశంలో జిల్లా అభివృద్ధి సంఘం తరుపున ప్రసంగిస్తూ అన్నారు. జిల్లా శాఖాధికారులందరూ యీ సమావేశంలో పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఆర్. నరసింహారెడ్డి ప్రసంగిస్తూ హైబ్రిడ్ సజ్జ 750 ఎకరాలు, జొన్న 200 ఎకరాలు మొక్కజొన్న 115 ఎకరాలు, నవ్వసంరక్షణకు 24200 ఎకరాలు పప్పుకు ఎరువులకు 8 నేలఎకరాలు, పత్తి 200 ఎకరాలలో పండించాలని నిర్ణయించామని, ఖరీఫ్‌పంట క్రింద 55112 ఎకరాలు సాగు జరుగుతున్నదని అధికోత్పత్తి క్రింద యిప్పుడు పండే పంట కాక యింకా 6544 టన్నులు ఖరీఫ్ పంట పండించాలని నిర్ణయించామన్నారు. సమితి అధ్యక్షులు శ్రీ నల్లపనేని కోటేశ్వరరావు, బి. డి. ఒ. శ్రీ పి. అప్పయ్య కలెక్టరు ప్రభృతులను స్వాగతం చెప్పారు. సమితి ప్రాంతంలోని నలుమూలలనుంచి ప్రజలు వచ్చి తమ కోరికలను కలెక్టరువారికి విజ్ఞప్తి ద్వారా అందజేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ కోటేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

శాంతినికేతన్, మే 8 : ఉత్తరాయన్‌లో రవీంద్రుని 100వ జయంతి ఆయన రచించిన పాటలు గానకచేరీతో జరుపబడింది. టాగోర్ పద్యాలు కొన్ని ఆయన చదువగానే రికార్డు చేసినవి కూడా వినిపించారు.

రాజోలులో కళాశాల ఏర్పాటుకు కృషి

నిధి సేకరణకై సన్నాహాలు

రాజోలు, మే 7—రాజోలులో ఈ సంవత్సరమునకైనా కళాశాల ప్రారంభించాలనే పట్టుదలతో తాలూకాలోని ప్రముఖులు, రాజోలు, గన్నవరం పంచాయతీ సమితి అధ్యక్షులు, ఉపధ్యక్షులు, రాజోలు న్యాయవాది, ఫైద్య ప్రముఖులు, వ్యాపారస్థులు గ్రామ గ్రామము పర్యటించుచూ పరాక్రమించాలని నిశ్చయించినట్లు తెలుసుకున్నారు. దేవదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీ రుద్రరాజు రామలింగరాజును ప్రముఖులు కలసికొని స్థలము కొంత మొత్తము సరాసరిగా సమకూర్చి సమర్పించనిలమని ప్రభుత్వ కళాశాలను రాజోలులో స్థాపించబడేటట్లు కృషి చేసి సహకరించమని విన్నవించారు. అందుకు తగు మొత్తము సేకరించి ఇచ్చిన యెడల ముఖ్యమంత్రితోనూ, మంత్రి మండలి వద్దనూ తెచ్చి తగు విధముగా తాత్సారమవకుండ శ్రీరామలింగరాజు తెలియ జేశారు. గతంలో శ్రీ బోళ్లసత్యనారాయణమూర్తి గారు కుటుంబము తరుపున రూ. 1 లక్ష నిధులకు ప్రకటించారు. రాజోలు పట్టణాభివృద్ధి సంఘము స్థలమునే సేకరించి ఇచ్చగలమని తెలియ చేసింది. వారి గ్రామస్థులు రూ 80 వేలు, తాటి పికవారు రూ. 50 వేలు, మంగినవారి కుటుంబము వారు రు. 25 వేలు, గుడిమెళ్లంకవారు రు. 25 వేలు విరాళమివ్వగలమని వాగ్దానము చేసినట్లు తెలియుచున్నది.

ఇకనూ ఆలస్యమంటే తరలు హామీ మొత్తము విరాళము నిచ్చుటకు సంసిద్ధులగుచున్నట్లు, తెలియవచ్చుచున్నది. రాజోలు తాలూకా డెవలప్‌మెంటు ట్రస్టు అను పేరుతో ఒక సంఘము రిజిస్టరు కాబడినది. (శ్రీ బోళ్ల సత్యనారాయణమూర్తి అధ్యక్షులు, శ్రీ వెంపరాల కామేశ్వరరావు కార్యదర్శి, డాక్టరు బిక్కిన జానకి రామారావు కోశాధికారి, శ్రీయుతులు రుద్రరాజు భీమరాజు, అల్లూరు సత్యనారాయణరాజు, నైనాల గణేశ్వరరావు, మంగిన నేనుగో పాలరావు, జాన పిరభద్రయ్య, సుబ్బనారాయణరావు సభ్యులు—మరి కొంతమందిని చేర్చుకొనుటకు ట్రస్టు బోర్డుకు అధికార నివ్వబడినది. జూలై నెలలో ప్రభుత్వ కళాశాలగా రాజోలు కళాశాల ఏర్పడగలదని ప్రజలు ఆశించుచున్నారు. (స్వ.వి.)

కోరుకొండ సమితిలో అభివృద్ధి కార్యక్రమాలు

రాజమండ్రి, మే 4 : ఎక్కువ ధాన్యోత్పత్తినిచ్చే మేలుజాతి విత్తనము ఐ. ఆర్.8. పంటిసీ, రైతులు ప్రయోగించేటట్టు కిలోడీపంటి విత్తనాలు సేకరించి, రైతులకు పంపిణీ చేయుటకు, రు. 30000 లూ—పంటను పాడుచేసే పురుగును నాశనం చేయు దానికి మందుల నిమిత్తం రు. 10800 మందు చల్లే పనిముట్లు 66 సాధనాలూ, కోరుకొండ సంచాయితీ సమితిలోని పంచాయితీలలో నిలువ చేసి రాయన్న మొదటి పంట కాలములో రైతులకందించుటకు ఏర్పాట్లు జరిగినాయి.

జిల్లా అభివృద్ధి మండలిఅధ్యక్షుడు శ్రీ తూర్పు గోదావరి జిల్లా కలెక్టరూ (శ్రీ పి. ఎస్. కృష్ణన్ సమితి సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ— యూనెల 22 వ తేదీన, వ్యవసాయాభివృద్ధికి ధాన్యపు పంటల ఉత్పత్తి పెంపుచేయటకూ (పాధాన్యత యివ్వవలసిన అగత్యమును నచ్చచెప్పారు.

8000 ఎకరాలలో ఎలుకల బాధ నిర్మూలనకూ— 300 ఎకరాలలో మేలుజాతి జొన్న పంటకూ పథకములో నిర్ణయించారు. 2940 పిటరికుటబ్బుల అమ్మోనియా సల్ఫేటు రాయన్న మొదటి పంట కాలంలో రైతులకు సరఫరా చేయుటకు నిర్ణయించారు.

కోటిపేసవరము— గోసవరములో కృత్రిమ చేపల్ల సంధానంలో పశుసంపద అభివృద్ధి కేంద్రాలు రెండు ఏర్పాటు చేయబడ్డారు.

జీడిమామిడి పంట అభివృద్ధికై, సారిలేని మామిడి పండ్ల తోటలకు సహాయ కార్యక్రమమునకు రూ. 378000 లు (పత్యేకించారు.

సమితి ఉపాధ్యక్షులు శ్రీ దంగేటివెంకటరత్నం సమావేశానికధ్యక్షత వహించి, జిల్లా కలెక్టర్ శ్రీ కృష్ణన్—జిల్లా వ్యవసాయశాఖాధికారి (పభృతి జిల్లా అధికారులకు స్వాగతం చెప్పారు.

సమితి సభ్యులు (పంచాయితీల అధ్యక్షులు సమితి (ప్రాంతంలో (ప్రయోజనకరమైన 'రాయదరువు లవ' లిఫ్టు యిరిగేషన్ స్కీమును రూ. 13 లక్షల ఖర్చుతో నిజమవుతుందనా నిర్వహించవచ్చునన్న సంకేతక అంచనాలూ జరగినవి.

అధికారుల వైఖరి

బందరు సభలో విమర్శ

(స్వకీయ విలేఖరి)

బందరు, మే 4: "రోడ్డురవాణా సంస్థలో కీలక స్థానాల్లో వున్న అధికారులు రెండవసంఘం పట్ల పక్షపాతంతో జాతీయ (ట్రేడ్‌యూనియన్ సంఘం పట్ల వ్యతిరేక వైఖరి వహిస్తున్నారని, అందుకు ఉదాహరణ గుడివాడ డిపో అని నిజయవాడ యూనియన్ కార్యదర్శి శ్రీ కె. ఆర్. వి. కె. మాలవ్యా విమర్శించారు.

ఆర్. టి. సి. బోర్డు సభ్యులైన శ్రీ మండలి వెంకటకృష్ణారావును సన్మానించేందుకు, ఆర్. టి. సి. వర్కర్స్ యూనియన్‌లో నిన్న జరిగిన సభలో యింకా అనేకమంది (పసంగించారు.

శ్రీ కొదాల అంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీ పరిన కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు.

గుడివాడ కండక్టర్ మాలి చైతన్యం, గుడివాడ యూనియన్ అధ్యక్షులు శ్రీ మన్నెలూరి (బహ్మానందరావు కూడా, గుడివాడ డిపో మేనేజరు పక్షపాత వైఖరిని సమర్థించి మాట్లాడారు అనే విషయాలు వివరించారు.

"మెమో రోడ్డురవాణా సంస్థలో ఏమి చేసినప్పటికి యుద్యోగులు— జాతీయ (ట్రేడ్ యూనియన్ అనుబంధ సంస్థగా వున్న పెన్షనర్ల యూనియన్ సభ్యుల సమస్యలు మరింత అయోమయం పరిస్థితిలో వున్నాయని' షానలు పంపిన సమస్యలు స్పష్టం చేశారు.

బోర్డు సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు యూనియన్ సమర్పించిన వినతి పత్రంలో ఈ క్రింది కోర్కెలు కోరారు. ఆ

(1) అయిదేండ్లుగా రిటయినరు (డ్రయివరు, కండక్టర్లుగా పనిచేసేవారిని పర్మనెంటు చేసి, దుస్తులు యివ్వాలి.

(2) ఈ మధ్య (ప్రభుత్వం టికెట్టు బాధ్యత (ప్రయాణికునిదే" అన్న ఉత్తర్వు నడక్షణ మేనేజమెంటు అమలు చేయాలి.

(3) సంస్థలో కాలి అయ్యే పోస్టుల్లో, ఈ సిబ్బంది కుటుంబాలకే యివ్వాలన్న నిబంధన అమలు పరచటం.

(4) 'డైరెక్టు రిక్రూట్‌మెంటు' లేకుండా సిబ్బందిలో లక్ష్యతులున్నవారికి (ప్రమోషన్లు యివ్వటం

(5) సిబ్బందికి యిచ్చే దుస్తులు, చెప్పులు మంచి రకాలని యివ్వాలి. (ట్రాఫిక్ పనివారికి యిచ్చే వాషింగ్ భత్యం లెక్కనుండి అయిదు రూపాయలకు పెంచాలని, మెకానికల్ సిబ్బందికి కూడా ఈ సౌకర్యాలు కల్పించాలి.

(6) హెల్పర్ మెకానిక్కులో లైసన్సు వున్నవారిని (డ్రయివర్లుగా నియమించాలని

(7) ఎ. డి. సి. లను టికెటు యిన్స్పెక్టర్లుగా మార్చాలని,

(8) (ప్రమోషనుమీద ఎ. డి. సి. అయిన వారికి ఒకే మూలనేలనము యివ్వాలని,

(9) కంట్రోలరు సదుపులు యింకా కొనసాగించాలని,

(10) (స్టైపేటు యాజమాన్యంగోనుండి పట్టిన సిబ్బందికి యిచ్చిన హామీలు అరులుపర చాలని,

(11) అర్హతజన్యుగా పని చేస్తున్నవారికి (ప్రమోషను యివ్వాలని, అర్హత పనికి మారినకు భత్యం 60 స్టైపెండు యివ్వాలని,

(12) (ప్రివిలేజ్ పాసులు, తిరునతి ఎక్సు(ప్రెసు బస్సుల్లో చెల్లేలాగు చూడాలని,

(13) పనికి పేరో నిమిత్తం లేకుండా యింటి అద్దె అలవెన్సు అమలు జరపాలని,

(14) సమ్మెకాలం 11 రోజులకు బోనస్ యిప్పించాలని, సిబ్బందికి వైద్య సౌకర్యాలు, యూనియన్ నిర్వహణకు బస్సు వారటులు అన్న జిల్లాల్లో ఉపయోగపడేలాగు యివ్వాలని కోరారు.

ఈ విషయాలను గురించి పరిశీలించి బోర్డు మందుకు తీసుకువెళ్లనని దీక్షలో జాతీయ (శేయస్సు దృష్టిలో పెట్టుకుని పని చెయ్యాలంటూ శ్రీ కృష్ణారావు అను జవాబులో చెప్పారు.

గుడివాడ మునిసిపల్ చైర్మన్ శ్రీ కటారి సత్యనారాయణ, తూరావెంకట్రావు, అన్నపరెడ్డి సత్యనారాయణ, వై. సుబ్రహ్మణ్యరావు కూడా సభలో పాల్గొన్నారు.

శ్రీ మనుబర్తి సత్యనారాయణ వందనసమర్పణ చేశారు.

అధికారాన్లచే భూమిశిస్తు పెంపు చట్టం నిబంధనల అతిక్రమణ

రెవిన్యూమంత్రికి రైతుసంఘం ఫిర్యాదు

(ఆంధ్రపత్రిక (పతినిధి)

హైదరాబాద్, మే 8—1967 భూమి శిస్తు హెచ్చింపు చట్టం క్రింద రూపొందించిన నిబంధనలను అధికారులు అతిక్రమిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేడు రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజుకు ఫిర్యాదు చేసింది. రైతు సంఘం (ప్రధాన కార్యదర్శి శ్రీ పై. వి. కృష్ణారావు నాయకత్వాన ఒక (ప్రతినిధివర్గం నిన్న రెవిన్యూ మంత్రితో సమావేశమైనారు.

(ప్రతినిధి వర్గంలో శ్రీ అరుట్ల లక్ష్మీ నరసింహారెడ్డి, శ్రీ కె. గోవిందరావు (ఎం. ఎల్. ఎ.) శ్రీ బి. బసిరెడ్డి, శ్రీ సి. విఠల్ రావులు వున్నారు.

హైదరాబాద్ కమతాలు, వ్యవసాయ భూములు చట్టంలోని 47 వ అధికరణం నుండి రద్దుచేయాలని ఈ (ప్రతినిధివర్గం మంత్రిని కోరింది. ఈ అధికరణంవలన అవినీతి పెరిగిందనీ, కోర్టులో కేసులు ఎక్కువవుతున్నాయనీ, తెలంగాణా (ప్రాంతంలో భూమి నిరక్షరులలో జాప్యం జరుగుతున్నదనీ (ప్రతినిధివర్గం నివేదించింది.

ఎస్టేటు భూమి చట్టంలోని 3 (2) సెక్షన్‌ను సవరించాలని గూడా ఈ (ప్రతినిధి వర్గం మంత్రిని కోరారు. ఈ విషయంలో తగు సవరణ తీసుకురావటానికై మంత్రి పూనే యిస్తారని శ్రీ కృష్ణారావు అన్నారు.

నష్టాలు కేటాయింపు, భూమి వివరాలు సేకరించటానికై అవసరం సిబ్బందిని నియమించటానికై మంత్రి అంగీకరించారని శ్రీ కృష్ణారావు అన్నారు.

—:o:—

ఉద్యోగ నియామకాలు : ముల్కీ నిబంధనలు

(ప్రభుత్వ ఉత్తర్వుపై కె. ఆర్. అమోస్ హర్షం

(ఆంధ్రపత్రిక (పతినిధి)

హైదరాబాద్, మే 9: తెలంగాణా ఉద్యోగుల (ప్రయోజనాలను పరిరక్షించాలనీ, నిబంధనలను సమర్థంగా ఉద్యోగాలకు జరిగిన నియామకాలను రద్దు చేయాలనీ వివిధ శాఖలకు (ప్రభుత్వంచే జారీ చేయబడిన కనుబట్టి బి. ఇ. (ప్రభుత్వ ఉత్తర్వు) పుర స్కరించుకొని, తెలంగాణా ఎస్. టి. ఇ. ల సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఆర్. అమోస్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.*

తెలంగాణా ఎస్. టి. ఇ. ల తరుపున ముఖ్యమంత్రికి సమర్పించిన ఒక విజ్ఞప్తి పత్రంలో వారిలా పేర్కొన్నారు : హైదరాబాద్ పరిధిన జరిగిన సంవత్సరంలో, కర్ణాటక, మహారాష్ట్ర (ప్రాంతాలు తెలంగాణా విడిచి తెలంగాణ, ఆంధ్రలో నివసించి పెద్దమొత్తం భారత (ప్రభుత్వ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఉద్యోగ (నివాస అర్హత) నిబంధనలు, 1959 లను పేర శాసనం చేసింది. తెలంగాణా (ప్రాంతంవారికి (ప్రభుత్వ ఉద్యోగంలో గాని, స్థానిక సంస్థలలో గాని ఉద్యోగ భద్రత పరిరక్షణకు యీ నిబంధనలు చాల అవశ్యకం. వీటి (పకారం తెలంగాణా (ప్రాంతంలో నివాసంగా వుండే వారికే తెలంగాణా (ప్రాంతపు ఉద్యోగాలు అభించాలనీ రాజధానిలో సచివాలయంలో అధికారులశాఖాధిపతుల వద్దనే (కామన్ పూల్) రిజర్వు చేయబడిన ఉద్యోగాలలో కనీసం మూడవ వంతు తెలంగాణా (ప్రాంతం వారికి చెందాలనీ యీ నిబ్బస్తిలో తెలియచేయబడింది.

(ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేస్తున్నప్పటికీ వివిధ శాఖలు, సరియైన పద్ధతిలో అమలు చేయుట లేదని పేర్కొన్నారు. హైకోర్టులో అనేక రిట్ దరఖాస్తులు పరిష్కరించబడవలసివున్నవనే విషయమే యీ సంగతిని ఋజువు చేస్తోంది అని విజ్ఞప్తిలో వివరించారు. రెవిన్యూశాఖ, వాణిజ్య సన్నులు, (రెజిస్టరీలు, వ్యవసాయం, స్థలములు, జనరలుగా.

ఆకాశవాణి

ఆదివారం, మే 12

హైదరాబాద్-ఎ (405.4 మీ)

ఉ. 6.30 పండేమాతరం 6.45 భక్తి రంజని 7.15 సంగీతభజన 7.30 ఆదివారపు 7.45 సుప్రభాతం 7.55 సూక్తిసుధాకరం 8.30 గ్రామం.

మ. 12.30 వార్తలు వార్తావళి 1.00 రంగవల్లి 1.40 చిత్రగీతి 2.10 చదువరులకు 3.00 నాటిక

సా. 5.55 స్థానిక (ప్రకటనలు 6.05 (ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 పలుగుబాట 7.30 చిత్రగీతి 7.45 జలాశయములు 8.15 ఉర్దూ సుప్రభాతం 8.20 సరోజినీ 8.30 చిత్రగీతి 9.15 భక్తిరంజని రాత్రి 9.45 విజయవాడకై 10.40 జరగనున్నవి.

హైదరాబాద్-బి (333.3 మీ)

కడప (333.3 మీ)

నెల్లూరు (322.6 మీ)

సా. 5.55 నుండి రా. 10.40 వరకు

(283 మీ)

మ. 2.00 చిత్రగీతి 2.20 సుగమ సంగీత

రా. 7.30 కర్ణాటక సంగీతం 8.00 పాశ్చాత్యసంగీతం 8.45 ఫిలాయిర్ 9.00 చిత్రగీతి 10.00 జరగనున్నవి.

విజయవాడ (357.1 మీ)

ఉ. 6.00 పండేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్యసంగీతం 7.15 సంగీత భజన 7.30 ఆదివారపు 8.30 బొమ్మలిల్లు.

మ. 12.30 వార్తలు వార్తావళి 1.00 రంగవల్లి 3.00 "పైశాచి"

సా. 5.55 స్థానిక (ప్రకటనలు 6.05 (ప్రాంతీయ వార్తలు 6.15 పూరాణకథ 6.45 పలుగుబాట 7.15 పంటసీమలు 7.45 పరిమళాలు 8.00 భీష్మసంగీతం 8.30 సితార్ 9.45 భక్తిరంజని రాత్రి 9.45 గ్రామం 10.35 జరగనున్నవి.

మద్రాసు-ఎ (416.7 మీ)

ఉ. 6.00 పండేమాతరం 6.55 గోటువాద్యం 7.30 చిత్రగీతం 8.00 టి. ఎ. సూరిబాబు 8.15 గ్రామం 10.30 సుప్రభాతం.

మ. 12.00 గ్రామం 12.30 వాద్యసంగీతం 1.00 వీణ 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగీతం 2.10 పిల్లలకు 3.00 సుమధుర పాటలు 3.30 "పనసలు"

సా. 5.30 పెళ్లిపై 5.45 వాద్యసంగీతం 6.45 చిత్రగీతం 8.00 గ్రామం 8.30 బుర్రకథ 10.15 వాద్యసంగీతం 11.00 జరగనున్నవి.

రైల్వే ఉద్యోగి రిట్ పిటీషన్

ఆంధ్ర హైకోర్టులో రూల్ నిసీ జారీ

("ఆంధ్రపత్రిక" (పతినిధి)

హైదరాబాద్, మే 9: దక్షిణ మధ్య రైల్వే పలాస నిర్వహణ అధికారులు, ఒక జూనియర్ హిందీ (ట్రాన్స్‌లేటర్ ఉద్యోగానికి అభ్యర్థిని ఎన్నిక చేయటంలో రైల్వే బోర్డు నిర్దేశించిన నియమనిబంధనలను పాటించలేదనీ, సెలక్షన్ బోర్డు ఏర్పాటే పక్షపాత బుద్ధిలో జరిగిందనీ, పేర్కొంటూ మొదట శ్రీ పై. నాగేశ్వరరావు (జనరల్ మేనేజరు లఫీసులో జూనియర్ హిందీ (ట్రాన్స్‌లేటర్) దాఖలు చేసిన రిట్ పిటీషనును ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ సి. కొండయ్య అనుమతించి స్వీకరించారు.

పిటీషనరు తమ రిట్ దరఖాస్తులో, రైల్వేలో వ్యవహారములను ఎట్టిస్వార్థము (రాకస్టాక్)చేసి ఒక ఉద్యోగి సర్వస్వాన్నీ హరించే ఉపాధ్యాయుడు మాత్రమే అయిన శ్రీ ఒ. పి. అర్మను ఎన్నిక చేసినందులో అతని పేరు చేర్చాలనీ, ఆవిధంగా పిటీషనరుగా నున్న యితరుల సీనియారిటీ సామర్థ్యం నిర్లక్ష్యం చేయబడినదనీ, రిట్ దరఖాస్తులో నివేదించబడింది. శ్రీ ఒ. పి. అర్మ సర్వీసుకు కూడా 24 గంటల నోటీసుతో రద్దు చేయటానికి అవకాశం వుందని కూడా పిటీషనర్‌తో పేర్కొనబడింది. న్యాయమూర్తి పిటీషనర్లు ప్రవేశపెట్టగా "రూల్ నిసీ" జారీ చేశారు.

పిటీషనరులు తరుపున శ్రీ బి. వి. సుబ్బారాయుడు, శ్రీ వి. వి. రాధాకృష్ణ వాదించారు. రైల్వే పెంనాధికార వర్గం తరుపున శ్రీ ఎస్. పి. శ్రీ వాత్సవ, న్యాయవాది హాజరయారు.

హైదరాబాద్, మే 9: శ్రీ శృంగేరీ శంకరమటంలో మే 11 వ తేదీన నృసింహా జయంతుత్సవాలు జరుగుతాయి. సాయంత్రం ఆరు గంటలకు పూజ హారతి తర్వాత సుబ్రహ్మణ్య సమాజం వారిచే భజన జరుపబడుతుంది.

ఖమ్మం జిల్లా అభివృద్ధికి 1½ కోట్లతో పథకాలు

భూమి తనఖా బ్యాంకువారి ఆమోదానికి ప్రధాన కారణం

(ఆంధ్రపత్రిక (పతినిధి)

హైదరాబాద్, మే 10: ఖమ్మం జిల్లా అభివృద్ధి 1,51,20,000 రూపాయల వ్యయంతో రూపొందించిన పథకాలను జిల్లా పరిషత్ ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ భూమి తనఖా బ్యాంకు వారి మంజూరు కోసం పంపారు.

493 బావుల (త్రవ్వడానికి, 901 ఎలక్ట్రిక్ మోటార్లు, ఖరీదులకు గాను, 89 ట్రాయిల్ పంపుల్ను ఖరీదు చేయడానికి ఖమ్మం పంచాయితీ సమితికి ఈ పథకంక్రింద 54 లక్షల 88 వేలు కేటాయించారు. తిరువాలూరుపాలెం పంచాయితీ సమితికి అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం 50 లక్షల 42 వేలు కేటాయించారు.

14 లక్షల 90 వేలు ఖమ్మం, కొత్తగూడెం డివిజన్లలో బావుల (త్రవ్వడానికి ఎలక్ట్రికల్ మోటార్లు మొదలయిన వాటికోసం కేటాయించారు. సుధీర్ పంచాయితీ సమితికి బావుల (త్రవ్వడానికి విద్యుత్ మోటారుల ఏర్పాటుకు 31 లక్షల కేటాయించారు.

భూమి తనఖాబ్యాంకు ద్వారా ఎగ్రికల్చరల్ లోన్స్ కాన్సెప్టు ప్రకారం రైతులకు యీ మొత్తాలను బుణంగా యిస్తారు.

చిట్యాల సమితి గ్రామాలలో పన్ను వసూలు

(ఆంధ్రపత్రిక (పతినిధి)

హైదరాబాద్, మే 10 : నల్గొండ జిల్లా చిట్యాల పంచాయితీ సమితిలోని 10 గ్రామ పంచాయితీలు 1967—68లో మొత్తానికి నూరుశాతం యిస్తామని వసూలు చేశాయి.

పంచాయితీల పేర్లు — గొల్ల బుద్దారం, గోపలాపురం, చల్లగంధి, మూడుసర్లి, సుబ్బిల్, రామనపల్లి, నేలపట్ల, ఎర్రంపల్లి, పెద కొండపర్తి, మాడాక్ పల్లర్.

పన్నుల వసూలులో గ్రామ సర్పంచులు, బి.డి.ఓ. శ్రద్ధ వహించారు.

తపాలా సిబ్బంది సమ్మె కొనసాగింపు

హైదరాబాద్, మే 9: మూడు, నాలుగో తరగతుల తపాలోద్యోగుల సమ్మె నేడుకూడా కొనసాగడంతో బోగార్లలు, స్టంపుల సేకరణలు, తపాలాశాఖ పనులను మూశారు.

దేవాపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
69 సంవత్సరములనుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు. 17.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 19

Applications are invited for undermentioned posts. Age as on 1.1.68 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.5.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 10th June, 1968 (24th June, 1968 for applicants from abroad and for those residing in the Andamans & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

One post at S. No. 4, and posts at S. Nos. 5 and 12 permanent. Posts at S. Nos. 14 and 15 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 2, 3, 7, 9, 10, 18, 19 and 21 temporary but likely to be retained on permanent basis. Posts at S. Nos. 8 and 16 temporary but likely to continue indefinitely. Post at S. No. 20 temporary but likely to continue on long term basis. Post at S. No. 1 temporary and to continue on year to year basis. One post at S. No. 4 and posts at S. Nos. 6, 11 and 13 temporary but likely to continue. Post at S. No. 17 purely temporary.

Permanent post at S. No. 4, one post each at S. Nos. 9 and 19 and post at S. No. 13 reserved for Scheduled Castes candidates. One post at S. No. 7 and posts at S. Nos. 3, 5 and 21 reserved for Scheduled Tribes candidates. Post at S. No. 8 reserved for Scheduled Tribes/Scheduled Castes candidate. Post at S. No. 20 reserved for Scheduled Castes candidate, failing which for Scheduled Tribes candidate. If no suitable candidates are available from such communities, all the above posts are to be treated as unreserved.

1. One Professor in Economics, Indian Co-operation Mission, Nepal, Ministry of External Affairs. Pay Rs. 1000—50—1500 plus special allowances as admissible in Nepal. Age preferably below 50 years. Qualifications essential (i) At least second class Master's degree in Economics of a recognised university or equivalent. (ii) About ten years' experience of teaching Economics, of which at least five years should be at the post-graduate level.

2. One Junior Scientific Officer, Defence Science Laboratory, Delhi, Ministry of Defence. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age preferably below 30 years. Qualifications essential: (i) Degree in any branch of Science of a recognised university or equivalent. (ii) Three-year diploma in Printing Technology of a recognised institute or equivalent.

3. One Scientific Assistant (Physical), Civil Engineering Laboratory, National Test House, Calcutta, Ministry of Works, Housing & Supply. Pay Rs. 325—15—475—EB—20—575.

పాకిస్తాన్‌లోని అమెరికా స్థావరాలు

భారత్ పై గూఢచారి చర్యల ఆరోపణ: బౌల్స్ ఖండన

కలకత్తా, మే 9: పాకిస్తాన్‌లోని అమెరికా స్థావరాలను భారత్‌పై గూఢచారి చర్యలకు ఉపయోగించడం లేదని, ఢిల్లీలోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బవుల్స్ చెప్పారు.

శ్రీ బవుల్స్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, పెషావర్‌లోని కొన్ని అమెరికా స్థావరాలను భారతదేశంపై గూఢచారి చర్యలకు వినియోగిస్తున్నారన్న వార్తలను ఖండించారు విలేకరుల ప్రశ్నకు శ్రీ బవుల్స్ జవాబిస్తూ యీ వార్తలు అసంబద్ధమైనవన్నారు.

పాకిస్తాన్‌లోని అమెరికా స్థావరాలను వేటిని భారత్‌పై గూఢచారి చర్యలకు ఉపయోగించడంగాని, దుర్వినియోగం చేయడంగాని జరగలేదని ఆయన స్పష్టంగా చెప్పారు.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధ ఒప్పందం పై సంతకం విషయంలో భారతదేశంపై ఒత్తిడి చేస్తున్నదన్న విషయాన్ని కూడా శ్రీ బవుల్స్ ఖండించారు.

అంతర్జాతీయ జీవిత పద్ధతులు తెలుసుకోవడానికి అమెరికా, ఐరోపాలకు వెడుతున్న యువకులకు విడ్కోలు చెప్పే సందర్భంలో హైదరాబాదు ఫత్తేమైదాన్ క్లబ్‌లో ఈ నెల 3వ తేదీన జరిగిన సమావేశంలో మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రసంగించారు.

పాటిల్‌పై రష్యా పత్రికల ఆగ్రహం

భారతనుంచి వాగన్లకొనుగోలు విషయంలో

మాస్కో, మే 9:

భారతదేశంలో తయారయ్యే రైల్వే వాగన్లు, ఉక్కు రేకులకు సోవియట్ యూనియన్ ఆర్డర్లు ఇవ్వడంలో గల నిజమైన లక్ష్యం గూర్చి భారతదేశంలో కొన్ని వర్గాలవారు వ్యక్తం చేసిన సందేహాలు సోవియట్ పత్రికలకు ఆగ్రహం కలిగించాయి.

సోవియట్ పత్రిక న్యూటైమ్సు ఈ న్యూటైమ్సు పత్రిక పేర్కొన్నది. సందర్భంలో కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ ఎస్. కె. పాటిల్ కొన్ని వారాల క్రితం బొంబాయిలో భారతీయ వాణిజ్యసంఘ సమావేశంలో చేసిన ప్రసంగాన్ని ప్రత్యేకించి పేర్కొన్నది.

భారతీయ రైల్వేకారులకు, ఉక్కురేకులకు సోవియట్ యూనియన్ ఆర్డర్లు ఇవ్వడం వింతగా ఉన్నదని శ్రీ పాటిల్ అన్నారనీ, అది నిజంగా రష్యా వాడకం కోసమేనా లేక ఇతర మార్కెట్లకు తరలిస్తున్నారా ? అని ఆయన సందేహం వ్యక్తం చేశారని ఆ పత్రిక తెల్పింది.

"శ్రీ పాటిల్ నిష్పక్షపాతమైన దృష్టితో, మాజీ రైల్వేమంత్రిగా ఒప్పందాన్ని చూచి ఉంటే, సోవియట్ యూనియన్ నూరించే ప్రమాణాల ప్రకారం వాటిని (రైల్వేకార్లను) అందజేయవలసి ఉంటుందనీ, సోవియట్ ఆర్థికవ్యవస్థ అవసరాలకు మాత్రమే అవి వినియోగం కాగలవనీ తెలికగా తెలిసేది" అని సోవియట్ పత్రిక న్యూటైమ్సు పత్రిక పేర్కొన్నది.

"సోవియట్—భారత వాణిజ్యం అభివృద్ధి చెందడాన్ని నిరోధించాలన్న లక్ష్యంతో శ్రీ పాటిల్ స్నేహవిరుద్ధమైన రంగాలలో అభివృద్ధి చెందడాన్ని నిరోధించాలన్న లక్ష్యంతో శ్రీ పాటిల్ స్నేహవిరుద్ధమైన ఈ ప్రకటన చేశారు" అని కూడా ఆ పత్రిక తెల్పింది.

"సోవియట్ ఆర్థికవ్యవస్థ అవసరాలకు భారతదేశంలో తయారు అయిన వస్తువులను ఇరోపికంగా కొనుగోలుచేసే లక్ష్యంతో, సోవియట్ యూనియన్, భారతదేశాలు సూతనంగా ఏ ఏ రంగాలలో సహకరించవచ్చునో ఇప్పుడు పరిశీలించడం జరుగుతోంది.

"భారత ప్రభుత్వం వ్యక్తం చేసిన కోరికను పురస్కరించుకుని సోవియట్ ప్రభుత్వం, భారతదేశంలో తయారయ్యే వస్తువులకు పెద్దపెట్టున ఆర్డర్లు ఇవ్వడానికి అంగీకరించింది. ఉభయదేశాల ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని పారిశ్రామికీకరంగంలో

(మిగతా 6వ కాలంలో)

వియత్నాంచర్చలు అమెరికా లక్ష్యాలు

— జాన్సన్ స్పష్టీకరణ

వాషింగ్టన్, మే 10: వియత్నామ్‌చర్చల గత రెండు రోజులుగా ఇక్కడ యుద్ధంలో ఎట్టి పరిష్కారం సాధించడానికైనా దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం సంప్రతింపులలో పాల్గొనవలసిందేనని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నిన్న రాత్రి ప్రకటించారు.

తాయ్‌లాండ్ ప్రధాని థనామ్ కిట్టికి జరిపిన సంభాషణల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో జాన్సన్ పై విధంగా తెలియజేశారు.

నేడు పారిస్‌లో ప్రారంభం కానున్న ప్రాథమిక సంభాషణలు వియత్నామ్‌లో శాంతి సాధనకు తీవ్రమైన చర్చలు జరగడానికి దారి తీయగలదని ఆశిస్తున్నామన్నారు.

పారిస్ సంభాషణల ప్రారంభ దశలో దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం కూడా పాల్గొనాలని జాన్సన్ ఎట్టుపట్టలేదు.

చర్చలు కొనసాగి సమస్య పరిష్కారం కుదిరే అవకాశాలేవైనా వున్న పక్షంలో సైగాన్ ప్రభుత్వమే గాక దాని మిత్రదేశాలు కూడా సంభాషణలలో పాల్గొనవలసి వుంటుందని ఆయన పేర్కొన్నారు.

వియత్నామ్ సమస్యపై మిత్రరాజ్యాల వైఖరికి మనిలా శిఖరాగ్ర సభ తీర్మానం ప్రాతిపదికగా వుంటుందని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. వియత్నామ్‌లో కమ్యూనిస్టు దురాక్రమణను అంతం చేయడమే ఈ తీర్మానం లక్ష్యం.

ఉత్తర వియత్నామ్ 20వ అక్షాంశ రేఖకు దక్షిణంగా మిగ్ విమాన స్థావరాలను కొత్తగా ఏర్పాటు చేసినట్లు తెలిసిందని జాన్సన్ వెల్లడించారు.

దర్పులపల్లు వాషింగ్టన్, ధోరణి

పారిస్, మే 10—పారిస్ సంభాషణలకు అమెరికా కాలవ్యవధి నిర్ణయించలేదని పారిస్ వచ్చిన అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు ఆవెరెల్ హరియన్ నిన్న ఇక్కడ తెలియజేశారు. తాను కొన్ని రోజుల తర్వాత వాషింగ్టన్‌కు తిరిగి వెళ్లిపోగలనని తమ ప్రతినిధివర్గ సభ్యులు మాత్రం సంభాషణలు కొనసాగేవరకు ఇక్కడే వుంటారని ఆయన చెప్పారు.

ఉత్తర వియత్నామ్‌నుంచి సైనికులు, ఆయుధాలు దక్షిణ వియత్నామ్‌కు పంపడాన్ని గురించి ఈ సంభాషణలలో తప్పక ప్రస్తావించడం జరుగుతుందని హరిమన్ పేర్కొన్నారు. అమెరికా మాత్రం సంభాషణలను చిత్తశుద్ధితోను, విశ్వాసంతోను ప్రారంభించగలదన్నారు. ఎదుటి పక్షం కూడా చిత్తశుద్ధితో సంభాషణలు జరిపితే అవి ముందుకు సాగగలవన్నారు.

పారిస్ సంభాషణల వివరాలను అమెరికా ఎప్పటికప్పుడు సైగాన్‌కు, ఇతర మిత్ర రాజ్యాలను తెలియపరచగలదని చెప్పారు.

హానోయ్ వైఖరి

హానోయ్, మే 10—పారిస్ చర్చలు అధికార పూర్వకమైనవేనని వియత్నామ్ సమస్యకు సంబంధించిన అన్ని విషయాలు చర్చకు రాగలవని విశ్వసనీయ వర్గాల వారు తెలియజేశారు.

ఉత్తర వియత్నామ్ వైఖరి 1965 ఏప్రిల్‌లో ప్రధాని ఫామ్ వాన్‌డాంగ్ చేసిన ప్రకటనకు భిన్నంగా లేదని పునరుద్ఘాటించబడింది.

ఆ ప్రకటనలో క్రింది అంశాలు వున్నవి: (1) దక్షిణ వియత్నామ్‌నుంచి అమెరికా సేనలు పూర్తిగా వైదొలగాలి. (2) 1954 జెనీవా ఒప్పందం ప్రకారం దక్షిణ వియత్నామ్‌ను తటస్థం చేయాలి. (3) దక్షిణ వియత్నామీల వ్యవహారాలను జాతీయ విముక్తి సంఘటన రాజకీయ కార్యక్రమం ప్రకారం పరిష్కరించాలి, (4) వియత్నామ్‌ను శాంతియుతంగా పునరైక్యం చేయాలి.

పారిస్ చర్చలలో విముక్తి సంఘటన పాల్గొనాలని ప్రతిపాదించబడలేదు. అదే సమయంలో సైగాన్ ప్రభుత్వం పాల్గొనడాన్ని హానోయ్, విముక్తి సంఘటన రెండూ వ్యతిరేకత తెలిపాయి.

జెనీవా ఒప్పందం ప్రాతిపదికపైనే పారిస్ చర్చలలో మాట్లాడగలనని హానోయ్ తెలిపినట్లు తెలుస్తున్నది.

సైగాన్ అధ్యక్షుని ప్రకటన

సైగాన్, మే 10: దక్షిణ వియత్నాం అధ్యక్షుడు గుయెన్‌వాన్ థియు నిన్నరాత్రి రేడియోలో ప్రసంగిస్తూ, దక్షిణవియత్నామ్‌లో కమ్యూనిస్టులతో కలసి మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తాము సుతరాము అంగీకరించబోమని స్పష్టం చేశారు.

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అవగాహన కుదిర్చే కృషి

సమాచార కేంద్రాలు నిర్వహించవలసినపాత్రపై రాష్ట్రపతి వివరణ

(8వ కాలం తరువాయి)

జైపూర్, మే 9: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య, వివిధ ప్రాంతాల ప్రజలమధ్య, వివిధ భాషా, సాంస్కృతిక వర్గాలవారిమధ్య పరస్పరావగాహన కలిగించడం అత్యంతావశ్యకమని రాష్ట్రపతి డా. జాకిర్ హుస్సేన్ నేటిరాత్రి ఇక్కడ ఉద్ఘాటించారు.

జైపూర్‌లో సమాచార కేంద్రం నూతన భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ రాష్ట్రపతి ఇంకా ఇలా అన్నారు: ఇలాంటి కేంద్రాలు రెండు పాత్రలను నిర్వహించాలి. ఒకవంక ప్రజలకు సమాచారం అందజేస్తూ, వేరొకవంక ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలి. మీకు అన్నివర్గాల ప్రజలతోనూ పరిచయం ఏర్పడుతుంది కాబట్టి ప్రజాభిప్రాయాన్ని అంచనా వేసే అవకాశం ఉంటుంది.

"భారతదేశం ప్రజాస్వామ్యానికి అంకితమైంది. ప్రజాస్వామిక ప్రభుత్వం ప్రజాభిప్రాయానికి తగినట్టుగా వ్యవహరించాలి. విజ్ఞులగు పౌరులు ప్రజాస్వామ్యానికి వెన్నెముక వంటివారు.

"స్వజ్ఞతపాత్రి, సంప్రదాయానికి కట్టుబడివున్న సమాజాన్ని చైతన్యవంతంగామార్చడానికి, శతాబ్దాల స్వజ్ఞత అనంతరం అభివృద్ధి చెందిన దేశాలస్థాయికి వచ్చేందుకు మనం ప్రయత్నిస్తున్నాం.

"ఇందుకు బ్రహ్మాండమైన కృషి జరగాలి. ఈ సందర్భంలో సామూహిక ప్రచార సాధనాలు నిర్వహించవలసిన పాత్ర అతిముఖ్యమైనది.

"అధునిక ప్రచారసాధనాలను వివేకవంతంగా వినియోగించుకున్నట్లయితే సమాజ పరివర్తన కార్యక్రమం శీఘ్రంగా కొనసాగుతుంది. పెద్దపెట్టున మార్పు సాధించాలంటే, ప్రజలు తమ దృక్పథాన్ని, ఆలోచనలను, ప్రవర్తనను మార్చుకొనడం అవసరం. వార్తాపత్రికలు, రేడియో, చలనచిత్రాలవంటి శక్తివంతమైన సాధనాలు ప్రజలకు నూతన పరిజ్ఞానాన్ని కలిగించి, సమాజ పరివర్తన కార్యక్రమంలో వారు క్రియాశీలకమైనపాత్ర నిర్వహించేట్లు చేస్తాయి. సామూహిక ప్రచార సాధనాలను క్రమబద్ధంగా వినియోగించుకున్నట్లయితే ప్రజలలో సృజనాత్మకశక్తులను మేల్కొల్పే శక్తులు ఉంటుంది.

ఇతోధికంగా సమన్వయం సాధించడానికిగల అవకాశాలను పరిశీలించడానికి కూడా సోవియట్ యూనియన్ సుముఖత తెల్పింది.

"ప్రధానమంత్రి శ్రీ ఎ.న్. కోసిగిన్ గత జనవరి మాసంలో భారత్‌ను సందర్శించినప్పుడు ఈ ఒప్పందం కుదిరింది. దరిమిలా మార్చిమాసంలో సోవియట్—భారత ఆర్థిక సహకారాన్ని అభివృద్ధిపరచుకునే మార్గాలను అన్వేషించేందుకు పలువురు సోవియట్ నిపుణులు భారతదేశాన్ని సందర్శించారు.

"కొంతమందికి ఇది రుచించలేదు. భారత్‌కు సోవియట్ యూనియన్ చేస్తున్న సహాయాన్ని కించపరచేందుకు, సోవియట్ వాణిజ్యవిధానం మూలతత్వాన్ని తారుమారు చేసేందుకు, ఉభయదేశాలమధ్య కుదిరిన ఒప్పందం అమలును ఆటంకపరచేందుకు వీరు ప్రయత్నిస్తున్నారు.

"కొన్ని బూర్జువా వార్తాపత్రికలు, రాజకీయ వ్యాఖ్యాతలు స్నేహవిరుద్ధమైన కట్టుకథలు ప్రచారం చేయడం ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదనీ, అయితే ప్రముఖ రాజకీయ నాయకులు స్వయంగా అలాంటి వూహాగానాలను వత్తిచేయడం దిగ్భ్రమ కలిగిస్తోందనీ కూడా ఆ పత్రిక వివరించింది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావా శ్రీ పాటిల్ పేరు ఎత్తకపోయినా, 'కాంగ్రెసుపార్టీ ప్రముఖ నాయకు' సోవియట్ ఆర్డర్ల లక్ష్యాన్ని సందేహించినట్లు పేర్కొన్నది.

స్వతంత్ర సంస్థగా తంతి తపాలా బోర్డు పునర్వ్యవస్థీకరణ

పరిశీలకబృందం సిఫారసు: ప్రస్తుత కమ్యూనికేషన్ శాఖ రద్దుకు సూచన

న్యూఢిల్లీ, మే 9:

తంతి, తపాలా బోర్డును రైల్వేబోర్డు మాదిరిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో స్వతంత్రప్రతిపత్తిగలవ్యవస్థగా పునర్వ్యవస్థీకరించాలని పరిపాలనా సంస్కరణల సంఘం నియమించిన పరిశీలకబృందం సిఫారసు చేసింది. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ ఈ బృందానికి అధ్యక్షులు.

ఈ బృందం తమ నివేదిక తొలి భాగాన్ని నిన్న పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతయ్యకు సమర్పించారు.

తంతి తపాలాబోర్డులో తపాలా సర్వీసులు, టెలికమ్యూనికేషన్ సర్వీసులు, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి ఒక్కొక్కరు నంతుసు ముగ్గురు సభ్యులు ఉండాలని ఈ బృందం సూచించింది. ఈ బోర్డుకు ప్రత్యేక చైర్మన్ పదవి ఒక్కరలేదని కూడా పేర్కొన్నారు. ఈ బోర్డుకు కూడా రైల్వేబోర్డుకు మాదిరిగా కొన్ని అధికారాలను ఇవ్వాలని కోరారు.

తంతి, తపాలా శాఖను రెండు వేరు వేరు శాఖలుగా విభజించడాన్ని గురించి ఈ పరిశీలక బృందం ప్రస్తావించి, తంతి తపాలా సర్వీసుల ప్రస్తుత అభివృద్ధి దశలో విభజించడం మంచిదికాదని పేర్కొన్నారు.

తంతి తపాలా, సర్వీసులకు కలిసిగాని, టెలికమ్యూనికేషన్‌లకు వేరుగాగాని ప్రభుత్వ రంగంలో కార్పొరేషన్‌ను నెలకొల్పడం కూడా ఇప్పుడు అవసరంలేదని పేర్కొన్నారు.

తంతి, తపాలా సర్వీసులలో వాణిజ్య ధృక్పథాన్ని కలుగచేయడానికి, ఖర్చితమైన నిర్వహణ అలవాట్లకు దోహదం చేయడానికి, ఈ సర్వీసుల ఆదాయాన్ని సాధారణ రెవెన్యూనుంచి వేరు చేయాలనీ, తంతి, తపాలా శాఖ మంత్రి ఈ సర్వీసుల బడ్జెట్‌ను పార్లమెంటుకు ప్రత్యేకంగా సమర్పించాలనీ సూచించారు.

పోస్ట్‌మాస్టర్స్ జనరల్‌కు, టెలిజిస్ జిల్లాల జనరల్ మేనేజర్లకు ఆర్థిక సలహాదార్లను ఏర్పాటుచేసి, వారికి అధికారులకు హెచ్చు అధికారాలను ఇవ్వాలన్నారు.

విదేశాల కమ్యూనికేషన్ సర్వీసును, వైర్లెస్ ప్లానింగ్, సమన్వయ సంస్థను తంతి తపాలా బోర్డులో విలీనం చేయాలన్న మరో ముఖ్యమైన సిఫార్సును ఈ బృందంచేసింది.

అదే విధంగా, సిద్ధాంతంగా తంతి తపాలా శాఖకోసం పని చేస్తున్న ప్రభుత్వ రంగంలోని ఇండియన్ టెలిఫోన్ పరిశ్రమను, హిందూస్థాన్ టెలిప్రింటర్స్, హిందూస్థాన్ కేబుల్స్‌ను తంతితపాలా బోర్డుకు బదిలీ చేయాలని కూడా సూచించారు.

ఈ సిఫారసులు పలితంగా కమ్యూనికేషన్ శాఖ ప్రస్తుతం దగ్గరంగా అవసరం లేదనీ రద్దుచేయవచ్చునని ఈ నివేదికలో పేర్కొన్నారు.

అశేష ఆంధ్రప్రజలను ఆనందింపజేస్తోన్న ఉత్తమ చిత్రం



60 రోజులు — అనేక క్షేత్రములు

ఉత్తరదేశ-కాశీ, బదరీనాథ్, కాశ్మీర్, ద్వారక యాత్రా స్పెషల్

27.5.68 తేది మద్రాసునుండి రా॥ 9 గం॥ బ॥ లు దేరును

ఈ యాత్రలో సత్యదేవు పూడూరు శ్రీరామరెడ్డిగారు కలుసుకొనినారు.

I వ క్లాసు పరుండుటకు 1 బర్తుతో 2 పూటల భోజనముతో రు. 1450/-

IIIవ క్లాసు రైలు ఛార్జీ, 2 పూటల భోజనముతో సహా రు. 700/-

మూడవ తేరేజిలో యింకను 25 సీటులే యున్నవి.

: వివరములకు :

నర్మదా ట్రావెల్ సర్వీస్

224, T. H. ROAD, మద్రాసు-5.

TOURIST AGENTS

బ్రాంచి: నర్మదా ట్రావెల్ సర్వీసు 12-7-10, న్యూ మేటుగూడ, సికింద్రాబాదు-17.

TELEFUNKEN

రూ. 328/- ఖరీదైన అద్వితీయమగు ట్రాన్సిస్టర్ 'బసంత్'!



బసంత్, మూడు బ్యాండ్‌ల పోర్టబుల్ ట్రాన్సిస్టర్. ఇది అద్వితీయమైనదా? అవును. అద్వితీయమగు ట్రాన్సిస్టర్! దీనితో ప్రపంచములోని అన్ని స్టేషన్‌ల నుంచి వినిపిస్తుంది! సాటిలేని ఆనందంతో కనిపిస్తుంది! ఇంకా విశేషాంశములు ఏవంటే: టెలిఫంకన్ బసంత్‌కు విశేషమైన పై రయల్ ఏరేంజ్‌మెంట్ వుండటవలన దానిని పోర్టబుల్ మరియు టేబుల్ మోడల్ ట్రాన్సిస్టర్‌గా ఉపయోగించవచ్చును. వేరే వున్న బ్యాటరీ స్థలము (కంపార్ట్‌మెంట్) లో బ్యాటరీని త్వరగా సులభంగా మార్చుకోవచ్చును. ఇంకా ఏమిటంటే, దానికి 10 ట్రాన్సిస్టర్లు, డయోడులు, వేల్‌లను మార్చుకోవడానికి 3 పుష్ బటన్ స్విచ్‌లు అత్యంత సమర్థతగల 10 సెం. మీ. స్పీకరు మరియు టోన్ కంట్రోల్ వున్నవి. కీచుమనడం, రోదన చెయ్యడం వుండవు.

టెలిఫంకన్ రేడియో యొక్క శబ్దం సుమధురం ఇదే దీని రహస్యం!



TELEFUNKEN

టెలిఫంకన్ ఇండియా లిమిటెడ్, బి-4, ఎక్. డి. ఎస్. ఇ, పార్టు 1, న్యూఢిల్లీ.

అనుమతి పొందిన డీలర్లు: యస్. పి. భద్రయ్య & కంపెనీ, ప్రకాశం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ * ఎలక్ట్రికల్ ఎంపోరియం రాష్ట్రపతి రోడ్డు, పశ్చిమగోదావరి (తూలుకు). * హిందుస్థాన్ ఏజన్సీస్, మెయిన్ రోడ్డు, రాజమండ్రి. * కాపిదాస్ రేడియోస్, బ్యాంక్ వీధి, హైదరాబాద్ * ఉమా ఎలక్ట్రానిక్స్, 28-2-52/ఎ, సూర్యబాగ్ జంక్షన్, విశాఖపట్నం.

సాంకేతిక విద్యా విషయము

రేడియో ఇంజనీరింగ్—గవర్నమెంటు ఇండస్ట్రియల్ స్కూల్ సర్టిఫికేట్ పరీక్షలకు: ట్రాన్సిస్టర్లు మరియు టెలివిజన్‌ల విషయమై ప్రత్యేక శ్రద్ధతో బోధనగరుపబడును. National Radio & Television Institute (Govt. Recngd) 20 సం॥ అనుభవముతో దక్షిణ ఇండియాలోకెల్ల శ్రేష్ఠమగుపరస్థ. Venkatesa Agraharam, Mylapore, Madras-4 ప్రాస్పెక్టసునకై 0—50 పై. పంపబడును.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gunthurgar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad.
Phone: Vijayawada 5667, 5226.